SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

**Digitized in 2006**
**by**
**Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.**
(http://www.thrinaina.com)

From the original owned by
**Sundarayya Vignana Kendram**
**and its partner Institutions**

as part of the
**British Library Endangered Archives Programme**
supported by the
**Lisbet Rausing Charitable Fund**

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

**Sundarayya Vignana Kendram,**
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

ముదుమ్బవేంకటాచార్య

రసప్రదీపిక అను వైద్యగ్రంథము

కాకినాడ, 1923

Record no 1632

Muḍumbavēṅkaṭācārya

Rasapradīpika anu vaidyagranthamu

Kākināḍa, 1923

Record no 1632

**SUNDARAYYA VIGNANA KENDRAM**
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

ముడుమ్బవేంకటాచార్య, 17th Cent.
రసప్రదీపిక అను వైద్యగ్రంథము : టీకాతాత్పర్యసహితము / ముడుంబ వేంకటాచార్య ప్రణీతము.- కాకినాడ : మాదేటి సన్యాసయ్య, 1923.
2, 74 p. ; 22 cm.
Record no. 1632

Muḍumbavēṅkaṭācārya, 17th Cent.
Rasapradīpika anu vaidyagranthamu : ṭīkātātparyasahitamu / Muḍumba Vēṅkaṭācārya praṇītamu.- Kākināḍa : Mādēṭi Sanyāsayya,
1923.
2, 74 p. ; 22 cm.
Record no. 1632

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

200

శ్రీరస్తు.

# రసప్రదీపిక

అను

## వైద్యగ్రంథము.

టీకా తాత్పర్య సహితము.

ఇది

రాజమహేంద్రవరము ఆంధ్రబుక్కుడిపో

మాదేటి సన్యాసయ్యగారిచే

ముద్రింపించి ప్రకటింపబడినది.

కాకినాడ.

స్కేప్ అండ్ కో., ముద్రాక్షరశాలయందు ముద్రితము.

7 1923

అలు రైటు రిజర్వుడు] [వెల రు 0—12—0

# ప్రకాశిక.

ఆంధ్రదేశమునఁ దెనుఁగుబాసలో ముద్రింపబడిన వైద్యశాస్త్రము లనేకములు గలవు. తొలుత మదరాసులో ననేకులు పుస్తకము ముద్రించుటయే ప్రధానముగ నెంచి తప్పులను బాటింపక తాళపత్రగ్రంథముల నెత్తి వ్రాయించి వారికిఁ దోఁచినవిధమునఁ బ్రకాశింపఁ జేసి గ్రంథములు వినశ్వరములు గాకుండ నిలిపి పున్నెము గట్టుకొనిరి. కాలక్రమమున ముద్రాయంత్రాధికారు లనేకులు తొలుతటి ప్రకాశకుల లోపముల సవరించుచుఁ దాముకొన్నిమార్పులు చేయుచుఁ బ్రచురించిన వైద్యగ్రంథము లనేకములు గలవు. కాని యేకారణముననో కొన్నిగ్రంథములు శాస్త్రసాంప్రదాయములకు విరుద్ధములుగ ముద్రింపఁబడి వైద్యులచిత్తములకు భ్రమనాపాదించుచున్నవి. ఈనడుమ కొందఱు దేశోద్ధారకు లట్టి గ్రంథములను ప్రాచీనము లైన తాళపత్రగ్రంథములతో నమూలము లైనసంస్కృతగ్రంథములతోను సరిచూచి నిక్కము లైన గ్రంథముల వెలువరించుచున్నారు. కొంత కాలమునకుఁ బూర్వ మీరసప్రదీపికను మదరాసువారి సాంప్రదాయము ననుసరించి మేము ముద్రించి విక్రయించితిమి. కాని యిక్కాలమట్టితప్పులకుప్పలు దోషపూరితములు నగు గ్రంథముల ప్రచారమును మాపుచేయునది గావున శుద్ధ మైనది శాస్త్రసమ్మత మైనదినగు గ్రంథముగఁ బ్రకాశింపఁజేయవలె నని తలంచి మే మాపనికి దొరకొంటిమి. అట్లు దొరకొని యనసగ మైనతావున నర్ధము గ్రంథమంతకుఁ దాత్పర్యము వ్రాయించి ప్రకటింపఁదలంచి యున్నసమయమున మామిత్రులు మ. రా. శ్రీ. సత్యవోలు అప్పారావుగారు తమ స్వగ్రామ మైనజన్నాడలో మంచివైద్యు లొక్కరు గల రనియువారికార్యము జేయసమర్థు లనియూ వారికడనున్న తాళపత్రగ్రంథముతో దీనిని సరిచూచి సవరించి ప్రచురించుటయుక్త మనియుఁ జెప్ప మే ముందులకు సమ్మతించి వారి నిప్పని నెరవేర్పవలయు నని కోర వా

రంపుటకు సమ్మతించి మ. రా. శ్రీ పెద్దింటి వెంకటాచార్యులవారిచే నీ పొత్తము సవరింపించి మాకొసగిరి. ఈ వెంకటాచార్యులుగారివంశములోనివారు కొన్నితరములనుండి వైద్యము చేయుచున్నారు. అందు ముఖ్యముగ పిచ్చివారికి వైద్యముచేయుటకు మనదేశములో వీరినిమించినవారు మఱియొకరు లేరని వ్రాయుట యతిశయోక్తి గాదని యాంధ్రదేశమునందంతటను వ్యాపించినవారికీర్తియే చాటగలదు. అట్టివారిచే సంస్కరింపఁ జేసి ప్రకాశింపఁ జేసిన యీగ్రంథము నాంధ్రదేశములోని వైద్యులందఱు నాదరింతురు గాక యని కోరుచున్నాము.

ఇట్లు విన్నవించు

ప్రకాశకులు.

మా మిత్రు లగు మ. రా. శ్రీ. సత్యవోలు అప్పారావుగారు రసప్రదీపిక వ్రాతప్రతిననుసరించి సవరించి తాత్పర్యముతోడ నవసరమైనతావుల ప్రతిపదార్థముతోడ నొకప్రతి వ్రాసి సరిచూడవలసినదని కోరినారు. నేను నావద్దనున్న ప్రతితో సరిచూచి వలయుతావుల విశేషాంశములఁ జేర్చి వారు వ్రాసిన ప్రతి సకలజనులకు సాహాయ్యమగునట్లు చేయ నెంచి నానేర్చినంతవఱకు శక్తివంచనఁ జేయక మెలగితి నని నమ్ముచున్నాను.

ముఖ్యముగ వైద్యుల కీపొత్త ముపయుక్తమగుట వారి కనుకూలములగు నర్థములనే పొందుపరచినాను. ఆంధ్రభాషామహాదేవి ననేకతరములనుండి సేవించుటచేత తేటతెల్లములగు మాటలు పట్టుపడిన నాతాత్పర్యార్థములు వ్రాయుట పొసంగినందున నీప్రతిమిక్కిలి నొప్పిదమై యుండునని నాతాత్పర్యము.

ఇట్లు

సకలజనవిధేయుఁడు

పెద్దింటి వెంకటాచార్యులు.

ఓమ్.

# రసప్రదీపిక.

## ప్రథమాశ్వాసము.

### ఇష్టదేవతాస్తుతి.

సీ. శ్రీలొసంగెడు వేదశైలరమానాథు
పాదారవిందముల్ భక్తిఁ దలఁచి
కూరేశ శ్రీభాష్యకృత్కురుకాధీశ్వ
రాదిపూర్వుల నాత్మ నభినుతించి
యశ్వినీదేవసమార్చనఁ గావించి
ధన్వంతరి ప్రసాదంబు వడసి
బాహటాదుల నెల్లఁ బ్రస్తుతిఁ గావించి
కలశసంభవునియంఘ్రులు భజించి
గీ. యాదివైద్యుల కెల్ల జోహారుఁ జేసి
మునుల నెల్లరఁ బ్రార్థించి ముదముతోడ
నాంజనేయులఁ బూజించి యాంధ్రభాషఁ
గవితఁ జెప్పెద వైద్యయోగంబు లెల్ల. ౧

(శ్రీలొసం...జేసి) శ్రీలు = సంపదలు, ఒసంగెడు = ఇచ్చునట్టి, వేదశైలరమానాథు = వేదాచలమునందుక్రీడించు విష్ణుమూర్తియొక్క, పాదారవిందముల్ = పాదములనెడుకమలములు; భక్తి = భక్తితోడ, తలఁచి = తలంచి, (కూరేశ...నుతించి) కూరేశశ్రీభాష్యకృత్కురుకాధీశ్వరాదిపూర్వులను = వైద్యశాస్త్రభాష్యకారు లగువారిని, ఆత్మన్ = మనస్సుతో, అభినుతించి = పూజించి, (అశ్వినీ ... గావించి) అశ్వినీదేవ (సమార్చన) = వైద్యశాస్త్రమును భూలోకమున నవతరింపఁజేసిన యశ్వినీదేవతలను సమార్చన = పూజ, గావించి = చేసి, (ధన్వంత...వడసి) ధన్వం

తరునికృపాదంబు = వైద్యశాస్త్రము నుద్ధరించిన ధన్వంతరునిదయ, వడసి = పొంది, బాహటాదుల నెన్న = బాహటము మున్నగు వైద్యశాస్త్రములను, లేక బాహటము మున్నగు వైద్యశాస్త్రములు రచించినవారిని ప్రస్తుతిఁ గావించి = పొగడి, కలశసంభవుని యంఘ్రులు = వైద్యశాస్త్రమునకు నైనయగస్త్యునిపాదములు, భజించి = పూజించి, ఆదివైద్యులకెల్ల = పూర్వపువైద్యులకందఱకు, జోహారు = నమస్కారము, జేసి, మునులనెల్లర = మునులనందఱను, ప్రార్థించి, ముదముతోడ = సంతసముతో, ఆంజనేయుల = వాయుపుత్రుని, పూజించి, ఆంధ్రభాష = తెనుగుభాషయందు, వైద్యయోగములు = వైద్యసంబంధములైన మార్గములు, ఎన్న = అన్నియు, కవిత = కవిత్వము, చెప్పెద = చెప్పుచున్నాను.

తా. సంకటక్షోణి నైనవేదాచలమునఁ గ్రీడించు వేంకటేశ్వరావతారము ధరించి నక్షత్రమూర్తిపాదములకు నమస్కరించి, భావ్యకారులను అశ్వినీదేవతలను ధన్వంతరిని, అంజనేయులను అగస్త్యునిఁ బూజించి బాహటాదులస్తుతించి పురాతనవైద్యులకు మునులకు నమస్కరించి వైద్యయోగము లాంధ్రభాషలోఁ జెప్పుచున్నా నని కవియభిప్రాయము

## గ్రంథకర్తృవిషయము.

క. శ్రీవత్సగోత్రజనితుఁడ
శ్రీవైష్ణవపాదపద్మ సేవారతుఁడన్
శ్రీవెంకటాభిధానుఁడ
శ్రీవెలయుమునుంబ కులము జెలఁగినవాఁడన్. ౧

అర్థము (సర్వజనసులభము.)

శా. శారీరంబు నిఘంటు ద్రవ్యగుణముల్ సంఖ్యానిదానంబు నా
ధారం బైనరసప్రదీపికయు సూత్రస్థానముల్ ధాత్రిలో
సారం బైనచికిత్ససంగ్రహము భైషజ్యంబు బాహటమిం
పారం జూచితి వేదశైలపతిపాదాబ్జైక సద్భక్తితోన్. ౩

(శారీరంబు—జూచితి) శారీరంబు = శరీరశాస్త్రము, నిఘంటు = నిఘంటువులు, ద్రవ్యగుణము = పదార్థములగుణము, సంఖ్యానిదానంబు = రోగనిదానము, నాధారం బైనరసప్రదీపికయు = శ్రేష్ఠమైనరసప్రదీపికయు, సూత్రస్థానము, చికిత్ససంగ్రహము, భైషజకల్పము, బాహటము, మున్నగుగ్రంథములు వేంకటాచలపతికరుణవలనఁ జూచితి నని భావము.



## ప్రతిజ్ఞ.

గీ. తెలిసినట్లుగను రసప్రదీపికయును
దెనుఁగుఁ గావింతు సుజనులు వినుతి సేయఁ
బారదోత్పత్తి పాషాణపంక్తి సర్వ
రత్నలోహాదుల ప్రకరణము లెల్ల. ౪

తెలిసినట్లుగ = నా నేర్చినంతవఱకు, రసప్రదీపికయును = రసప్రదీపిక యనునీ గ్రంథమును, పారదోత్పత్తి = పాదరసముయొక్క పుట్టుక, పాషాణపంక్తి = పాషాణములవివరము, సర్వరత్నలోహాదులప్రకరణములు = సర్వరత్నములయొక్కయు లోహములయొక్కయు భేదములు, సుజనులు వినుతి సేయ = సజ్జనులు మెచ్చుకొనునట్లు, తెనుఁగుఁ గావింతు = తెనుఁగింతును.

వ. అనుచు నీప్రకారంబున నాశ్వినులు ధన్వంతరికిఁ జెప్పిన తెఱంగున నగస్త్యుండా త్రేయున కిట్లనియె. ౫

క. తారకదైత్యుఁడు బ్రహ్మను
గూరిచి తప మాచరించి కుటిలాత్ముం డై
ధారుణి నెవ్వరు నతనిని
వారింపం దరము గానివరములు గొనియెన్. ౬

అర్థము సులభము.

మ. ఒకనాఁ డాగ్రహ మెత్తి దేవతలపై హుమ్మంచు దండెత్తినం
బ్రకటం బైనబలంబుతో నెదిరి శుంభద్వేగుఁ డై యింద్రుఁ డా
జికిఁ దా నోర్వక పాఱె దిక్కు లదరం జిత్తంబులో రోయుచు
న్నకలంకస్థితి తారకుం డరిగె బాహాటోప మేపారఁగన్. ౭

తా. దేవతలమీఁద నాగ్రహముఁ జెంది తారకుం డొక్కనాఁడు దండెత్త, వానిదాడికిఁ జాలక దేవేంద్రుఁడు పాఱిపోయెను అనంతరము తారకుఁడు మరల తన నగరమునకుఁ బోయెను.

ఉ. అంతట విష్ణుదేవు నియమాత్మకుఁ డై మదిఁ గూర్చి యింద్రుఁడ
త్యంతమహోగ్ర మాతపమునయ్యెడ సేయఁగ వచ్చి నీతపం
బింతియ చాలు దైత్యు వధియింపఁగ రుద్రసుతుండు గాని యీ
వంతయు నోంపలేవు సురవర్గము దోడ్కొనిపొమ్ము ప్రోలికిన్ ౮

(అంతట...సేయఁగ) అంతట = అనంతరము, నియమాత్ముఁ డై = నిష్ఠతోఁ గూడినవాఁడై, క్లిష్టతపము = ఘోరతపస్సు, మది = మనస్సునందు, నల్పి = ప్రతిష్ఠించి, అప్పురాంతకమహోగ్రవ్రతపమునప్పుడు = అప్పుడెడతెగని యుగ్రతపస్సును ఇంద్రుఁడు = దేవతలప్రభువు, సేయఁగ = నిర్వహింపఁగ, (వచ్చి...చాలు) వచ్చి = విష్ణుమూర్తి) ప్రత్యక్షమై నీతపం బింకేటఁ జాలు = నీ గావించుతపస్సు చాలింపుము. (దైత్యు...లేరు) దైత్యు = దానవుని, రుద్రసుతుండు గాని = ఈశ్వరునికుమారుఁడు కాని, సురవ్రజము = దేవతాసమూహము, అనంతయణంపలేదు = ఇంచుకైనను జయింపఁ జాలదు. (పోలికిన్...పొమ్ము) పోలికిన్ = పట్టణమునకు, తోడ్కొని = వెంటఁబెట్టుకొని, పొమ్ము = వెడలుము.

వ. తదనంతరమందు పార్వతీపరమేశ్వరులకు పరస్పరానురాగంబు గల్పింప నింద్రప్రార్థితుం డై కందర్పుండు తమి నేచిన నప్పార్వతీపశుపతులు తపంబుఁ జాలించి యప్పర్వత కందరంబునందు.

క. చెలఁగుచు నన్యోన్యము మరు
కలహంబున గెలుతు మనుచుఁ గాంక్షలతోడన్
సొలయక యలయక తొలఁగక
సలిపిరి రతి వేయుదివ్యసంవత్సరముల్. ౧౦

వ. అప్పుడు. ౧౧

చ. చెలఁగుచు నగ్ని నిర్జరులచేతను బ్రార్థితుఁ డై కపోతరూ
పలవడఁ దాల్చి కందరమునందుఁ దగం జరియించి వారలం
గలయఁగఁ జూచుచున్ మదిని గంపము నొందుచునుండ శంభుఁడుం
దెలిసి తదగ్నిహోత్రుఁ డని దిగ్గున సిగ్గున లేచి గ్రక్కునన్. ౧౨

(చెలఁగుచు...దాల్చి) చెలఁగుచు = ప్రకాశించుచు, అగ్ని = అగ్నిదేవుఁడు, నిర్జరులచేతను = దేవతలచేతను (అమరా నిర్జరా దేవ...అమరము) ప్రార్థితుఁడై = ప్రార్థింపఁబడినవాఁడై కపోతరూపు = గువ్వరూపు, దాల్చి = ధరియించి, కందరమునందు = చెట్లతోపులయందు, చరియించి = సంచరించి, వారలన్ = ఆపార్వతీపరమేశ్వరులను, చూచుచున్ = కనుగొనుచు, మదిని = మనస్సునందు, కంపము = భయము ఒందుచు = పూనుచు, ఉండ, శంభుఁడు = శివుఁడు (శంభురీశః పశుపతిశ్శివశ్శూలీ మహేశ్వరః, అ. ము) తెలిసి = కనిపెట్టి, తదగ్నిహోత్రుఁ డని = ఆయగ్నిదేవుఁడని



దిగ్గునసిగ్గునన్ = సిగ్గుచేతవెంటనే, లేచి, గ్రక్కునన్ = తోడనే, (అని ముందుపద్యమున కన్వయము.)

వ. అగ్నిదేవుని మృడుండు భంగపరిచె. అనంతరము. ౧౩

క. భంగపడి యగ్ని వణఁకుచు
గంగం జెడఁగ్రక్క నదియుఁ గాల్వగ నపుడు
త్తుంగతరంగంబులచే
గంగయు శివవీర్య మపుడు కడకుం ద్రోసెన్. ౧౪

చ. మునుకొని రుద్రవీర్యము నమోఘము గావున రుద్రసంఖ్య వై
తునుకలు భూమి పైఁ బడినతోడనె షడ్విధ మైనబిందువుల్
చనువున నెక్కడెల్లుపొదచక్కని జిక్కినఁ గృత్తికాజనం
బనయము నేగుదెంచి తమి నందఱు బ్రోచిరి కొన్నివర్షముల్ ౧౫

రుద్రసంఖ్య = పదియొకటి (అజుఁడు, ఏకపాదుఁడు, అహిర్బుధ్న్యుఁడు, త్వష్ట్ర, రుద్రుఁడు, హరుఁడు, శంభుఁడు, త్ర్యంబకుఁడు, అపరాజితుఁడు, ఈశానుఁడు, త్రిభువనుఁడు నని యేకాదశరుద్రులు.

క. ఫదపడి షణ్ముఖుఁ డంతట
నుదయం బై దేవతలు మహోత్సవత గనన్
గదనమునఁ దారకాసురు
నదయత వధియించి బ్రోచె నమరులనెల్లన్. ౧౬

అదయత = దయలేకుండ, వధియించి = చంపి, ప్రోచెన్ — రక్షించెను,

రసభేదము.

గీ. ఐదువిధములబిందువు లచటఁ బడుట
చేత శతయోజనంబులలోఁతు గలిగి
రసరసేంద్రంబు సూతపారదము మిశ్ర
కంబు నన నెప్పి పంచకూపంబు లయ్యె. ౧౭

రసము, రసేంద్రంబు, సూతము, పారదము, మిశ్రకము, నని యైదుకూపంబు లయ్యె.

సీ. రసము నిర్దోష మై రక్తవర్ణంబు నై
యమృతస్వరూప మై [illegible]రుదాని

నమరులు సేవించి యమరత్వ మొందిరి
మతీరసేంద్రంబు శ్యామలమురూక్ష
మతిచంచలంబు నై యమరు బన్నగు లెల్ల
సేవించి కాయసంసిద్ధిఁ గనిరి
పీతవర్ణతరూక్ష సూతంబునను గల్గు
పాండువర్ణం బది పాదరసము

గీ. సకలవర్ణము లలరు మిశ్రకమునందు
నిట్టిహార వీర్యమహిమంబు లెవ్వరేని
గురు తెఱింగిన నారోగ్యకర మొనర్చి
ఫలము లీడేర్చు సకలసంపద లొసంగు. ౧౮

(రసము...ఒందిరి) రసము, నిర్దోష మై = దోషములేని దై అమృతస్వరూప మై = మృత్యువును లేకుండఁ జేయునది యై, రక్తవర్ణంబు నై = యెఱ్ఱనిరంగుఁగల దై అలరుదాని=ప్రకాశించుదానిని, అమరులు = దేవతలు, సేవించి=భుజించి, అమరత్వము= మృత్యువును జయించుగుణము, ఒందిరి = పొందిరి. (మతీర...గనిరి) మతీరసేంద్రంబు= మతీయూరసేంద్ర మనురసము, శ్యామలతరూక్షము = నల్లనికాంతి గలదై, అతిచంచలత్వ మై = మిక్కిలిచలనముగలదై, అమరు = ఓప్పును, పన్నగులు, సేవించి = భుజించి, కాయసంసిద్ధి = దేహసిద్ధిని, గనిరి = కాంచిరి, (పీతవ..గల్గు) పీతవర్ణతరూక్ష = పచ్చనికాంతి, సూతంబునకు = సూర మను పేరు గల రసమునకు, గల్గు = కలిగియుండును, (పాండువ.. సము) పాండువర్ణం బది = తెల్లనిరంగుఁగలది, పాదరసము = పాదరసమను రసము, (ఇట్టిహా...లొసంగు) ఇట్టిహారవీర్యమహిమంబు = ఈగుణములు గలిగినశివుని వీర్యమహిమము, ఎవ్వరేని = ఏవారలైనను, గురు తెఱింగిన = తెలిసికొనినయెడల, ఆరోగ్యతర మొనర్చు = రోగముమండి విముక్తులఁజేయును, ఫలములీడేర్చు = కోర్కెల నొసంగును, సకలసంపద లొసంగు = సమస్తభాగ్యములు నొసంగును.

క. అనఘ రసేంద్రియకూపము
లనఁ దగు విను మిపుడు వేగ నమరుం డగుచున్
ఘనదుర్ఘట మగుసూతము
జనముల కేగతి లభించుఁ జయ్యనఁ జెపుమా. ౧౯

అనఘా రసేంద్రియాదికూపములు జను కేగతి దొరకునో చెప్పవలయు.

వ. అనఘుడు. ౨౦



రసాకర్షణము.

సీ. మునినాథ యాకూపముల సమీపమునందు
దరదదేశం బందు ద్రాని జనులు
తీరైనకన్యక దిద్ది వైశాఖమా
సమునందు ప్రథమరజస్వ లైన
నాల్నాడు సేయించి నాతి శృంగారించి
గుఱ్ఱము నెక్కించి కూర్మి ననుప
చని నుయ్యి తొంగిచూచినయంతనా పార
దము నింతిని హరింపఁ దలఁచి యపుడె

గీ. గ్రక్కునను వెళ్ళి వాయువేగమునఁ గొమ్మ
జాడ నేతెంచి యొక్కయోజనముపొడవు
నబ్బకుండఁగఁ దిరిగిపో నారసంబు
భ్రాంతితోడుతఁ బూర్వకూపమునఁ జొచ్చు. ౨౧

వైశాఖమాసమునఁ బ్రథమరజస్వల యైనకన్యక నాకూపములచెంత కలంకరించి గుఱ్ఱ మెక్కించి పంప నందలిరస మాకన్నియనుహరింప వాయువేగంబునఁ బైకెగయు నని యా నవు డాయన్నులమిన్నయును నతివేగంబున తనహయంబును మరలింపఁ బట్టఁజాలక రసము మరల పూర్వకూపంబునఁ జొచ్చు ననియుఁ దాత్పర్యము.

చ. ఇల రస మేఁగుదెంచి మగు డేఁగుచు గుంటలయందుఁ జిక్కినం
బలుమరు నాగవంగకృతపాత్రిలచే నది తీసి దేశవా
సులు పదిలంబు సేయుదురు సూత మణంగినమృత్తికంతయుం
దెలియఁగఁ దెచ్చి పారదముఁ దీతురు పాతనయంత్రవిద్యచేఁ. ౨౨

(నాగ + ము) నాగము = సత్తు (వంగ + ము) వంగము = తగరము సూతము = పాదరసము పారదము = పాదరసము.

పారదమహిమ.

మత్తకోకిల. భూరితాపసవర్య సూతము పుట్టినంతయు నీకునిం
పారఁ జెప్పితి పారదంబుప్రభావము న్వినుమ గ్నిసం

స్కారయుక్తిని భస్మమౌటకు గాఢమూర్ఛ,యటంచు రా
పారదంబుకుచావు లేదనిపల్కె శంభుఁడుమున్నుగా ౨౩

(భూరి...జెప్పితి) భూరితాపసపర్య = గొప్పవాఁడ వైనయో మునిశ్రేష్ఠుఁడా, సూతముపుట్టుకంతయు = పాదరసముయొక్క పుట్టుకనీకునింపారఁజెప్పితి = నీకుసకలముఁ దెలిపితిని. పారదంబుప్రభావమువ్వినుము = పాదరసముయొక్క మహిమము, వినుము అగ్నిసంస్కారయుక్తిని = అగ్నిలోఁదగులఁబెట్టుటచేత భస్మమౌటకు = బూదియగుటకు, గాఢమూర్ఛయటఁచును = తీవ్రముగా స్మృతిఁ దప్పుట యందురు, ఆపారదంబుకు = ఆపాదరసమునకు, చావు = మృత్యువు, లేదని,శంభుఁడుమున్నుగాన్ = శివుఁడుమొదలగువారు, పల్కె = చెప్పెను.

గీ. పారదం బొకటియే సులభంబుగాని
సూతమిశ్రకములు రెండునూతు లిపుడు
కానరావు తుషారంబు గప్పుకతన
నవనిజనులకుఁ బోవరా దచటి కెపుడు. ౨౪

పారదం బొకటియే = ఒక్కపాదరసము సులభంబుగాని = తేలికగదొరకును గాని సూతమిశ్రకములు = సూతము మిశ్రకము,ననురసములు, (గల) రెండునూతులిపుడు = రెండుబావులు నిప్పుడు, గానరావు = కనపడవు, తుషారము = మంచు, కప్పుకతన = అలమికొని యున్నకారణమున, అవనిజనులకు = భూమిపైజన్మించిన మనుజులకు, పోవరాదచటికెపుడు = ఎన్నడు నచ్చోటికిఁ జోర శక్యము గాదు.

పారదపూజ.

సీ. భక్షణంబును గరస్పర్శనంబును దాన
మును ధ్యానమును పరిపూజనంబు
ననఁ బంచవిధము లై యమరు పారదపూజ
భక్షణంబున సర్వపాపహరము
స్పర్శనంబున ముక్తి సత్యంబుగాఁ గల్గు
దానంబునను తులాదానఫలము
ధ్యానంబు బ్రహ్మహత్యాదుల నణఁగించుఁ
బూజింప శివకోటిపూజఫలము



గీ. రసమురసమనిపల్క సర్వాఘహారము
పచ్చిదియు శుద్ధియైనది భస్మమైన
యదియు శివబ్రహ్మహరిరూప మనుచుఁ దార్క్ష్యులు
మునులు జెప్పిరి యాత్రేయమునివరేణ్య. ౨౫

ఆత్రేయమునివరేణ్య = ఆత్రేయమునిశ్రేష్ఠుఁడా, భక్షణము = తినుట, కరస్పర్శనము = చేతితోముట్టుకొనుట, దానమును = పరుల కుచితముగ నిచ్చుట, ధ్యానమును = మనస్సునం దద్దానిని తలఁచుట, పరిపూజనంబు = లెస్సగాఁ బూజించుట, అనఁబంచవిధము లై = అనఁగాన్నైదువిధము లై, పారదపూజ = పాదరసమును పూజించుట, అమరు = ఒప్పుచుండును. 'భక్షణంబునసర్వపాపహరము = తినుటవలన పాపము లన్నియు నణఁగిపోవును, స్పర్శంబున ముక్తి సత్యంబుగాఁ గల్గు = ముట్టుకొనుటవలన మోక్షము నిజముగాఁ గలుగును, దానంబునను తులాదానఫలము = దానమిచ్చుటవలన బంగారము దావ మిచ్చినఫలము, ధ్యానంబుబ్రహ్మహత్యాదులనణఁగించు = ప్రార్థించుటవలన బ్రహ్మహత్యమున్నగుదోషముల తొలఁగించును, పూజింప = కొలుచుటవలన, శివకోటి పూజఫలము = కోటి శివలింగములఁ గొలిచిన ఫలము, రసమురసమనిపల్క = రసమురసమనిపల్కినయెడల, సర్వాఘహారము = సర్వపాపనివారణము. పచ్చిదియు శుద్ధియైనది భస్మమైనయదియు = పుట్టినపదార్థము పుట్టినట్లున్నదియు మూలికాదులచేత దోషమును తొలఁగింపబడినదియు అగ్నిలోపుటము బెట్టినదియు (నను మూఁడువిధములైనరసము) శివబ్రహ్మహరిరూపమనుచు = శివుఁడు బ్రహ్మ విష్ణువు నని, తార్క్ష్యమునులు = కశ్యపుఁడుమున్నగుతపస్వులు చెప్పిరి = పలికినారు.

దూషణమువలనిదోషము.

గీ. హరునితేజస్స్వరూప మై యమృత మైన
పారదము నిందజేసినవారు బ్రహ్మ
కల్పశతములు బహునరకములయందు
మునుఁగు చుండెద రాత్రేయమునివరేణ్య. ౨౬

తా. ఓయాత్రేయా! శివునితేజోరూపము నమృతము నైనపాదరసమును నిందించినజను లనేకబ్రహ్మకల్పశతములు నరకకూపములఁ బడియుందురు.

## రసదోష కారణము.

సుగంధి. అనయమిట్టిపారదంబున మితభక్తితోడభూ
జనులు సేవఁజేసి చేసి చాలఁ గాయసిద్ధినే

వనట లేక మృతియు లేక కార్యసత్వసంపదల్
ఘనతఁ గలిగి యుందు రెల్ల కాలము న్ముదంబుతో. ౨౭

రసదోషకారణములు.

అనయము = ఎల్లప్పుడు, ఇట్టిపారదంబు = ఈపాదరసము, వమితభక్తితోడ = ఎడతెగనిభక్తితో, భూజనులు = మానవులు, కాయసిద్ధి = (శరీర) దేహశుద్ధికొఱకు సేవజేసి = తినుటవలన, మేలుకలిగి = శుభముగలిగి, యేవనటలేక = ఏదుఃఖము లేక, మృతియు లేక = (అకాల) మృత్యువులేక, అవార్యసత్వసంపదల్ = ఎడతెగనిబలసంపత్తితో, ఘనతఁగలిగి = గొప్పతనముఁగలిగి, ముదంబుతో = మహానందముతో, ఎల్లకాలము = జీవించియున్నంతకాలము, ఉందురు = (సౌఖ్యము) గలిగియుందురు.

శా. ఆరీతిం ద్రిదశత్వ మొంది జను లత్యానంద మొందన్ సునా
సీరుం డాత్మ నెఱింగి భీతిగదురన్ శ్రీకంఠునిన్ వేఁడినన్
దోరం బై నెలకొన్న ద్వాదశమహాదోషంబు లందుంచె నిం
పారం వాని నెఱుంగఁ జెప్పెదకరంబానందమింపొందఁగన్. ౨౮

ఆరీతిన్ = అట్లు ధృఢముగ సేవించుటవలన త్రిదశత్వమొంది = దేవత్వముజెంది (అమరా నిర్జరా దేవ త్రిదశా విబుధా స్సురాః అ) జనులత్యానందమొందన్ = మానవులు సంతోష మొందఁగా, సునాశీరుండు = ఇంద్రుఁడు (వృద్ధశ్రవా స్సునాశీరః పురుహూతః పురందరః అమ) భీతిగదురన్ = భయపడి, శ్రీకంఠునిన్ = శివుని (ఉగ్రః కపర్దీ శ్రీకణ్ఠ శ్శితికణ్ఠః కపాలభృత్. అ) వేఁడినన్ = ప్రార్థింపఁగా, తోరం బై నెలకొన్నద్వాదశమహాదోషంబులు = దృఢముగా నంటియుండు పదిరెండుమహాదోషంబులు అందుచె = ఆపాదరసమందుంచెను. ఇంపార న్వాటినెఱుంగఁజెప్పెద = ఆదోషము లన్నియుఁ జెప్పెదను.

సీ. మలమగ్నిగరలచాపల గౌరవాఖ్యదో
షము లన నైదు నైసర్గికములు
సలిలభూశైలదోషంబులు మూఁడును
నాగవంగములందు నాల్గుపుట్టు
నమరగా నీయేడు నౌపాధికంబు లై
సప్తకంచుక లమసంజ్ఞ నుండు



నిలను ద్వాదశదోషములు పాదరసమందు
ప్రబలంబు లై యుండు భవ్యచరిత
గీ వానిపేళ్ళను శుద్ధులు వాని దుష్ట
చేష్టితంబులు వేర్వేఱఁ జెప్పుచుంటి
వినుము శంకరు మదిలోన వినుతిఁజేసి
యశ్వినులు మున్ను జెప్పినయట్టి తెఱఁగు. ౨౯

తా. మలము అగ్ని విషము చాపలము గౌరవములు, సలిలభూశైలనాగవంగదోషములు. మున్నగుద్వాదశదోషంబులు శంకరునందు మనస్సు నిల్పి యశ్వినీదేవతలు చెప్పినవిధ మెఱింగింతు నని తాత్పర్యము.

క. మలదోషముచే నుదరం
బలవడు మూర్ఛయును వాంతి యగు నగ్నిగుణం
బలవేగము నరికట్టును
బలిమిని దాహంబుఁ గుష్ఠ ప్రబలఁ గ జేయున్. 30

మలదోషమువలన జలోదరము వాంతి మూర్ఛయుఁ బుట్టును. అగ్నిదోషమున్న యెడ, మలబద్ధము అతిదాహము కుష్ఠరోగము గలుగును.

సీ. విషదోషమున మూర్ఛ వెసమృత్యువును జేయు
వడిగురుత్వమునంద వహ్నిజేయుఁ
జపలదోషంబునఁ జెనఁటికుష్ఠువుఁ గల్గు
బుట్టించు గుష్ఠంబు భూమిజంబు
శైలదోషం బది జాడ్య మెంతయుఁ జేయు
వాతపైత్యముఁ జేయు వారిజంబు
వడిగలయానాగవంగదోషంబులు
గళగండగుల్మరోగములు సేయుఁ
గీ. గాన నష్టాదశాఖ్యసంస్కారములు మ
హేశుఁ డొనరించె మున్ను రసేంద్రమునకు
ఫలము లెన్నైన శుద్ధులఁ బారదంబు
సేయవచ్చునునోటార సేయరాదు. ౩౧

విషదోషమున మూర్ఛయు, మృత్యువు, వహ్నిదోషమున గురుత్వము చపలదోషమునఁ భూదోషమునఁ కుష్ఠరోగము శైలదోషమున రోగము వారిదోషమున వాతపైత్యములు నాగవంగదోషముల గండగుల్మరోగములు గలుగును గాన రసేంద్రమునకు శుద్ధి (అష్టాదశ) సంస్కారములు చేసెను. పాదరసము శుద్ధిఁజేయుటవలన ఫలము లెన్నేనికలుగును. గాని దానిని నిస్సత్వము చేయనలవి గాదు. (ఓటాబు = నిస్సత్వ మగు)

సీ. సూతంబు స్వేదనచేతఁ దీవ్రం బగు
మర్దనంబునను నిర్మలము నగును
మూర్ఛనచే దోషములు వాయు నూత ము
ద్ధాపన శ్వేతత్వ మాఁపుసేయుఁ
బాతనత్రియముచే సూతం బమృత మా
నవనిరోధమున నాప్యాయనంబు
నియమనవిధిచేత నిలుచును కదలక
దీపనంబున ముఖదీప్తి గలుగు
గీ. వాసనంబున యోగనివాస మాను
చారణంబున బలమును జాలఁజేయు
జారణంబునఁ బద్ధ మాఁ బారదంబు
కడ్డమశుద్ధుల మేలు శ్రీకంఠు డెఱుఁగు. 3౨

తా. దోషసహిత మైనరసము శుద్ధిఁజేయ 1 స్వేదనము 2 మర్దనము 3 మూర్ఛనము 4 ఉత్థాపనము 5 పాతనము 6 నిరోధనము 7 నియమనము 8 దీపనము 9 వాసనము 10 చారణము 11 జారణము ననువిధులు శాస్త్రమునఁ జెప్పఁబడియె. స్వేదనమున తీవ్రము, మర్దనమున నిర్మలము ఉత్థాపనమున దుర్గంధము, పాతనత్రియమున త్రిర్యక్పాతనము ఊర్ధ్వపాతనము అధఃపాతనము ననిమూఁడు) అమృతము నగును. రోధనమున నాప్యాయత నియమనమునఁ జాంచల్యము గదలక నిలుచును. దీపనమున ముఖదీప్తియు వాసనమున యోగసంవాసముఁ గలుగును. జారణమున బద్ధమగును. తక్కినసంస్కారములు శివున కెఱుక.

శా. ఆవా లుప్పు కటుత్రియంబు కలబం దల్లంబున న్నూరి యా
తావిన్నిష్టములోన సూత మిడి బట్టం గట్టి వ్రేలాడఁగా



సౌవీరంబున నింపి భాండమున నోజం గట్టి యామీఁదటన్
సేవ న్మూఁడుపుటంబు లగ్నినిడినన్ స్వేదాఖ్యఁ జెన్నొందెడిన్. 33

తా. ఆవాలు ఉప్పు, (కటుత్రయము) = శొంఠి పిప్పలి మిరియాలు ఈమూఁడు కటుత్రియ మనఁబడును, కలబంద అల్లము సమముగాఁ జేర్చినూరి ఆముద్దలో సూతము రస ముంచి దానిపైని అనఁగా సూత ముంచినముద్ద గుడ్డలోనుంచి వ్రేలగట్టి కడుగునీళ్లతో నింపినకుండయందు మూఁడుదినము లుంచి తరువాత మూఁడుపుటములువెట్టశుద్ధి యగును. దీనిని డోలాయంత్ర మందురు.

## మర్దనవిధి.

సీ. కరధూపమునను త్రికటికంబు పసుపును
బెల్ల మావాల్ పులిచల్ల యిటికె
పొడి నుప్పు నావ గొంగడిపాత యుమ్మెత్త
చిత్రమూలపువేరు చెక్కఁ జేర్చి
పాదరసంబుకు పదియాఱుభాగము
లొక్కటొక్కటి నిడి చక్కగాను
కలిఁబోసి మూన్నాళ్ళు గట్టిగా మర్దింప
గంచుకదోషంబు గళితమౌను.
గీ. నిర్మలం బగుకాంతితో నిలుచు రసము
గాన మర్దనవిధిఁ జేయఁ గడఁగవలయు
వినుము మల వహ్నివిషదోషవిధియు నీవు
మహితగుణధుర్య యాత్రేయమానివర్య. 3౪

తా. కరధూప మనఁగా వంటచేయఁ తావునపట్టుబూజు, శొంఠి పిప్పలి మిరియాల్లు, బెల్లము పసపు తెల్లనియావాలు పులిచల్ల యిటుకపొడి ఉప్పు నల్లనియావాలు గొంగలిపీచు ఉమ్మెత్త చిత్రమూలపువేరుపైనుండుచెక్క ఈవస్తువులు పాదరసమునకు పదియాఱుభాగము లొక్కటొకటిఁ గూర్చి కడుగుపోసి మూఁడుదినములుమర్దించినయెడలఁ గంచుకదోషము పోయినిర్మల మై దోషరహిత మగును. రసము స్వచ్ఛ మైనకాంతితో నుండును. ఇఁక మలదోషము వహ్నిదోషము పోవుమార్గ మెఱింగించెదను.

## మూర్ఛనవిధి.

గీ. ఇలను మలవహ్నివిషదోషముల నణంపఁ
దలఁచి కలబంద త్రిఫలచిత్రకముకెల్లఁ
గూర్చి యేడుదినంబులు కుదియనూఱ
మూర్ఛవిధి యందురు సూతంబు మూర్ఛబోవు. ౩౫

కలబంద కరకతాడియుసిరిక లనుత్రిఫలములు చిత్రమూలము వీనితో నేడుదినములు రసమును కదియనూఱినయెడల మలదోషము వహ్నిదోషముఁ బోయి రసము మూర్ఛబోవును. దీనిని మూర్ఛవిధి యందురు.

### ఉత్థాపనవిధి.

క. కదలక సూతము మూర్ఛ
న్గదిసిన జల మైన వేఁడికలితో నైనం
బదిలముగఁ గడగ మేల్కను
నదియుత్థాపనవి ధిగనునందురుమానుల్. ౩౬

తా. మూర్ఛఁజెంది రసము కదలక నిలిచినపుడు జలము చేతనైనను వేఁడికడుగుతో నైనను గడిగినయెడల మరలమేల్కొనును. దీని నుత్థాపనవిధి యందురు.

## ఊర్ధ్వపాతనవిధి.

గీ. తామ్రభస్మంబుఁ గలి పారదంబు నూఱి
యటికె నిడి మంటవేయఁగ నదియు మీఁది
ఘటముఁ బట్టును నాగవంగములఁ బాసి
దాని మునులెల్ల నూర్ధ్వపాతన మటండ్రు ౩౭

తా. తామ్రభస్మముతోడను కడుగుతోడను పాదరసముకలిపి నూరి యటికలో నూరినముద్దనుంచి పైన కుండబోరగిలఁబెట్టి క్రింద మంటలబెట్టినయెడల నారసము పైకుండకులోపలిభాగమున నంటికొనును. దీనినే మునులు ఊర్ధ్వపాతన మని పలికిరి ఇందువలన నాగవంగములసంపర్కమునఁగలిగినదోషము పోవును.



## తిర్యక్పాతనవిధి.

గీ. అర్ధనాళంబుతో సూతకాభ్రకములు
గట్టిగా నూఱి కుండలోఁ బెట్టి కుండ
నడ్డముగఁ బెట్టి పెద్దమం టమరఁజేయఁ
దగును తిర్యక్సమాఖ్య పాతనవిధంబు

తా. అర్ధనాళము అనగాఁ బియ్యము గాని గోధుములు గాని యుడికించినగంజితో సూతకాభ్రకములు సమముగఁజేర్చి నూఱికుండలో బెట్టిపైన కుండమూసి రెంటికి గుడ్డచుట్టి మట్టిపూసి మందుంచినదాని నడ్డముగఁ బెట్టి దానిక్రిందమంట బెట్టు విధికి తిర్యక్పాతన మని పలుకుదురు.

### అధఃపాతనవిధి.

గీ. సర్షపము లుప్పు శిగ్రుబీజములు త్రిఫల
పారదముతోడ మెత్తగానూఱి మీఁది
కుండలోఁ బెట్టి క్రిందటికుండఁ జేరఁగ
నగ్నిఁబెట్ట నధఃపాత మండ్రు బుధులు

తా. ఆవాలు ఉప్పు మునగగింజలు కరకతాడి యుసిరికలు సమభాగములుగ పాదరసముతో మెత్తగానూఱి యొకకుండలోఁబోసి దానిపై నొకకుండ మూసి మొదటికుండక్రిందమంటబెట్టి పుటముఁ బెట్టువిధికి నధఃపాతన మని బుధులు పలికిరి.

### రోధనవిధి.

ఉ. ఆరయ స్వేదనాదివిధు లన్నిఁట సూతము మందవీర్యమౌ
ధారుణిలో నిరోధనవిధం బొగి సేయుదు రుప్పుఁబోసియా
పేరుపులోనఁ బారదముఁ బెట్టి జలంబునుజల్లి మూఁకుడిం
పారఁగ మూసి మీఁద లఘు వైనపుటం బిడివండఁగాఁదగున్ దరం

తా. స్వేదనాది విధులవలన రసము మందవీర్యముఁ గలది యగును. మఱియు నిరోధనవిధంబు మఱియొకటి కలదు, ఒకమూఁకుడులో ఉప్పుఁబోసి దానిపైన పాదరసముబోసి నీరుజల్లి మఱియొక మూఁకుడుపైన మూసి చిన్నమంటఁబెట్టి పుటముఁబెట్టవలెను. దీనికి నిరోధన మని పేరు.

## నియమనవిధి.

సీ. క్షితిస్వేదనాదులచే జపలాదిక
గుణములు రసమును గూడియుండు
నట్టిచాపల్యంబు హరియింప నియమన
విధి సేయ వలయుఁ బ్రావీణ్యమెసఁగఁ
గల్లుప్పు వేపచెక్కయు క్షీరికాకోలి
గొడ్డుకాఁకరగడ్డ గోధుమలును
నజకందంబు సర్పాక్షి యమృతవల్లిఁ
గూర్చి యైనను గలకొలఁదినైన
మునుపు చెప్పినరీతిని మూఁడునాళ్లు
స్వేదనంబును విధి పూని చేసిరేని
సప్తకంచుకములును నైసర్గికములుఁ
బాసి పాదరసంబు శుభంబు లొసఁగు ౪౧

తా. స్వేదనములవలనరసమునకు చలనమున్న గుగుణములు నశింపవు. ఆచాపల్యమును హరించుటకు నియమనవిధిఁ జేయవలయును. కల్లుప్పు వేపచెక్క పాలచెక్క శేగుచెక్క గొడ్డుకాఁకరగడ్డ గోధుమలు తామరతూడు సర్పాక్షి తిప్పతీగ మున్నగునివి సమముగాఁ గాని యన్నియు లేనియెడ దొరకినవిమాత్రము సమముగ గాని గూర్చి వెనుకఁ జెప్పినరీతిని స్వేదనవిధి మూఁడుదినములు చేసినయెడల సప్తకంచుకదోషములు నశించి పాదరసము పరిశుభ్రమై శుభము లొసఁగును.

## దీపనవిధి.

సీ. పటుపంచకంబు నభ్రకము త్రిక్షార స
ర్షపవహ్ని శిగ్రుబీజములు గొడ్డు
కాఁకర పాతాళగరుడ భూనాగముల్
క్షీరకాకోలియుఁ జిలికివెలమ
శంఖపుష్పియుకాసిసంబు దింటెనయును
కలబందపిప్పళ్ళు కరక నేల



తాడి కలియుఁ బొరదాబు మిర్యంబులు
నమ్లవర్గంబుచే నమరనూఱి
గీ. రసమువండినకుండలోఁ బొసఁగనుంచి
యంత్రమున మూఁడుదినములు నమరవండ
దీప్నవిధి యనఁబడును తద్దివ్యరసము
కాంతితోడుత సభ్రికగ్రాసమడఁగు.

తా. సైంధవలవణము సౌవర్చలవణము బిడాలలవణము కాచలవణము సముద్రలవణ్బము ధాన్యాభ్రకము సర్జక్షారము యవక్షారము టంకక్షారము ఆవాలు వెలిగారము చిత్రమూలము మునగగింజలు గొడ్డుకాఁకర పాతాళగరుడ వానపాము కాకిదొండ చివికివెలమ తెల్లగంటెన కాసీసము గింటెనవేరు కలబంద పిప్పళ్ళు కరక నేలతాడి కడుగు వీటినన్నిఁటిని గాని కొన్నిటిని గాని*పాదరసముతో సమముగాఁజేర్చి మిరియాలు అమ్లరసములచే నూఱి రసమువండినకుండలోనుంచి డోలాయంత్రమున మూఁడుదినములుఁ రసము వండ దీపనవిధి యనఁబడును. ఆదివ్యరసముస్వచ్ఛమై కాంతితోనుండును.

---

* పుల్లదబ్బ నిమ్మ మాదీఫలము సినగపులునును నారింజ పులిచింత చింతపండు నునువవి యామ్లవర్గ మనఁబడును.

క. కలబందరసము పసపును
గలయఁగ మర్దించి సూతకము పాతనచే
లలితముగ వండ దోషం
బులఁ బాపిశుభంబు లొసఁగు భూతలమందున్ ౪౩

తా. కలబందరసము పసపుఁ జేర్చి నూఱి సూతక మను రస మునమముగఁజేరి మర్దించి ముద్దఁజేసి పాతనయంత్రమునం దుంచి సన్ననిమంటమీఁద వండినయెడల దోషములు పోవును.

(ఇంగిలీకమునుండి రసము దీయువిధానము)

సీ. ఇంగిలీకంబున నిమిడియున్నరసంబు
దీసెడుమార్గంబు దెలియవినుము
లోయంచు ఖల్వంబులోన నింగిలికంబు
నొకసేరుమాత్రంబునుంచిమఱియు

వారిజపాకుద్రవంబున నొకజాము
జంబీరరసమున జామునూఱి
యదిబిళ్ళవలెఁ జేసి యటికిలో నిడి క్రింద
నగ్ని బెట్టించియు నందుమీఁద

గీ. ఘటము మీఁదట నొకపేడకడవఁ గట్టి
జలము లోఁగిఁబోయుచును నాల్గుజాములుండఁ
దోడనే పుట్టురసము నిర్దోషమగుచు
రుజల నెడఁబాపి జనుల కారోగ్యమిచ్చు. ౪౪

తా. ఇంగిలీకమునం దుండురసముఁ దీయువిధానము నీకుఁ దెలియఁజెప్పెద. వినుము. వారిజ మనఁగాపారిభద్రవృక్ష మని పేరు. పారిభద్రము దేవదారువృక్షమునకు పేరు. కావునవారిజపాకురసమనఁగా దేవదారుపత్రరసమును లోయంచుగలఖల్వములో నుంచినసేరుఇంగిలీకములోను బోసి యొకజామును. (వారిజమునకు బాడిస మనియు బాడిత మనియు రూపాంతరములు గలవు. బాడిస మన్నను దేవదారు వనియె వైద్యసాంప్రదాయార్థము) (జంబీరరస మనఁగా నిట నిమ్మపండ్లరస మని వాడ వలయును) నిమ్మపండ్లరసమున నొకజాము నూఱియది బిళ్లవలెఁ జేసి దానినొకయటికలో నుంచి దానిపై నింకొకకుండను బోరగిలఁ జేసి పైనున్నకుండమీఁద పేడతో నీరునిలుచున ట్లొకకుండవలెఁ జేసియందు నీరుఁబోయుచుఁ గ్రింద మంటఁ బెట్టి నాలుగుజాములు పండినయెడ నడుగున నున్నకుండలోని ఇంగిలీకము నూఱియుంచినబిళ్లయందలిరసము పైనున్నకుండను పట్టికొనును. ఆరసము నిర్దోష మై జనులరోగములఁ బాపి యారోగ్యము నిచ్చును.

రససిందూర లక్షణము

క. సింధూరలక్షణంబును
బంధురగతి నాంధ్రకావ్య పద్ధతితో నా
సంధులుఁ దెలియఁగఁ బల్కెద
నంధునకును దివ్యదృష్టి యబ్బినరీతిన్ ౪౫

తా. గ్రుడ్డివానికి దివ్యదృష్టి గలిగినవిధమునఁ దెలియనివారికిసైతము తెల్లమగునట్లు తేటతెలుఁగుమాటలతో సింధూరలక్షణమును దానివిధానమును దెలుపుచున్నాఁడను.



సీ. ఏడుపైపూతల నిచ్చిన కుప్పెలో
పల గంధకము సమభాగరసము
గట్టిబట్టనుగట్టి గంధకమునఁ బెట్టి
కుప్పెవాతను శ్వేతకుక్కుటంబు
రక్తంబు వెలిగారయుక్తంబు గా నూఱి
యాఁరిచి వాలుకాయంత్రమునను
చతురత నాలుగుజాములు సెగఁబెట్టి
ఘూఱఁబూసినమన్ను మొదలఁదీసి

గీ. సాంగశీతల మైనవిశ్వాస మొనర
వల్లమాత్రంబు సేవించువారలకును
విష్ణుచక్రము నసురులవిధముఁ బోలి
రుజల నెడఁబాపి జనుల కారోగ్యమిచ్చు ౪౬

తా. ఏడుమారులు పూసి యెండబెట్టినకుప్పె (మూస) లో రసమును గంధకమును సమభాగములుగ నూఱి గుడ్డలో నానూఱినముద్దనుంచి మూసయడుగునగంధకముంచి దానిపైనీగుడ్డమూట నిడి పైభాగమున మఱలఁగొంతగంధకము తెల్లకోడినెత్తురుతో నూఱినవెలిగారము నిడి మూస పెంకుతో మూతవైచి యామూఁత గలతావున మట్టిపూఁత పూసి యారనిచ్చి వాలుకాయంత్రమున నేర్పుతో నాలుగుజాములు వండి చల్లారినపిమ్మటఁ దీయవలయును. (సాంగశీతలమనగా లోనిరసముగూడ చల్లార వలయు నని భావము.) అట్లుశుద్ధిఁ జేసినరసము సిందూర మై రాక్షసులను విష్ణుచక్రము ఛేదించినట్లు సకలవ్యాధులను నీసిందూరరసము నివారింపఁజేయును.

ఉ. పారదగంధకంబు లొకభాగము నాల్గవభాగ మానవా
సారము కుప్పెఁ బెట్టి పదిజాములు వండినఁ గెంపుసొంపుతోఁ
ధారుణిఁ బుట్టు సిందుర ముదారత నడ్డిగ యెత్తు నిచ్చినన్
ఘోరన రోగపుంజములఁ బోరి హరించు నమోఘవీర్యమై ౪౭

తా. పాదరసము, గంధకము, సమభాగములుగను నవాసార మందు నాల్గవభాగముగను గూర్చి నూఱిముద్దగాఁ జేసి యది యొకమూసలో నునిచి వాలుకాయంత్రమునఁ బదిజాములు వండినయెడ రసము కెంపువలె తళతళలాడుచు మెఱయుచు సిం

దూర మగును. అట్టిసిందూరము మోతాదు అడ్డిగ (రెండుగురుగింజపూసల) యెత్తుచొప్పున సేవించిన సకలవ్యాధులు హరించును.

ఉ. చొక్కపుమూఁడుభాగములు సూతము, సీసము గంధకంబునొ
క్కొక్కకపాలుఁ గూర్చికొని యోపికతోడుత నూరి కుప్పెలో
జక్కఁగఁ బెట్టి మంటఁ బదిజాములు వైచిన రక్తవర్ణిక
మిక్కిలి గల్గి రోగముల మీఱి హరించు నమోఘశక్తి మై ౨౮

తా. మేలైన. పాదరసము మూఁడుభాగములు సీసము గంధకము నొక్కొకపాలుఁ (అనఁగా సీసమునకు మూఁడుభాగములు రసముండవలయు ననియు సీసము గంధకము సమభాగములుగ నుండవలయు ననియుఁ గ్రహింపనగును) జేర్చినూఱి యాముద్దను కుప్పెలోఁ బెట్టి పదిజాములు వాలుకాయంత్రమున వండినయెడల రసము రక్తమువలె నెఱ్ఱనై సిందూర మగును. అట్టిసిందూర మెల్లవ్యాధుల నివారించును.

సీ. ఇవ్విధంబున ఫలియించుసిందూరంబు
నుభవింపఁగవలె నడ్డిగెత్తు
వందనంబులఁ జేసి వైద్యునిఁ బిలిపించి
శుభముహూర్తంబున శుద్ధితోడ
జ్వరబాధితునకుఁ బిప్పళ్లనుజిలకఱ్ఱ
బలుజన్నులకును వావిలిరసంబు
రక్తపైత్యములకు ద్రాక్షయు శర్కర
బహుకాసములకుఁ బిప్పలియు దేనె
క్షయరోగములకు నాజ్యంబు లవంగంబు
వట్టితృష్ణలకును వట్టివేళ్ళు
అరుచికి మాతులుంగాదిరసంబును
ఛర్దులకును పేలసత్తుతోడఁ
గూర్చి వైద్యులు ననుపానగుణము లెఱిఁగి
యగణితము లైనరోగంబులందు యుక్తి
బలిమినిచ్చిన రోగముల్ దొలఁగఁజేయు
హరునిసంబంధ మైనరసౌషధములు ౨౯



తా. దేవతావందనముఁ గావించి వైద్యునిఁ బిలిపించి శుచియైనమస్కారపురస్సరముగ బహూకరించి యిదివఱకుఁ జెప్పినరీతిని సమకూర్చినసిందూరమును పూటకు అడ్డిగెత్తువంతున మోతాదు నావైద్యుఁ డివ్వ రోగి యగువాఁడు సేవింపవలయు. అట్టి మోతాదును వైద్యుఁడు జ్వరబాధితునకు జీలకఱ్ఱయుఁ బిప్పళ్ళు, సన్నిపాతములకు (జన్ని = అనగా సన్నిపాతరోగము) వావిలాకురసమును, రక్తపిత్తములకుఁ జక్కెరయు, ద్రాక్షయు, కాసవ్యాధులకు పిప్పలియుఁ దేనెయు, క్షయరోగములకు నేయియు లవంగములు, దప్పికలకు వట్టివేరు, అరుచికి మాతులుంగాదిరసము, వాంతులకు పరిపేలపిండియు ననుపానములుగఁ గూర్చిఁ సేవింప నిచ్చుటవలన నాయారోగములు నశించును. మఱియు వైద్యుఁడు తనబుద్ధిబలమునుబట్టి యనుపానభేదములు కల్పించి రోగములఁ దొలఁగించుటయు నొప్పిదము.

## రసకర్పూరము.

క. రససంభవ ప్రకారము
వెససంస్కారములు నీకు వివరించితి నే
రసకర్పూరప్రభావము
పొసఁగఁగ వినిపింతు మౌనిపుంగవ తెలియన్ ౩౦

తా. ఓమౌనివర్యా! రససంభవప్రకారము రససంస్కారములుఁ దెలిపితిని. ఇఁక రసకర్పూరప్రభావము వినిపింతుఁ గావున నవధరింపుము.

మ. లలిఁ బంచాంగుళిధూర్తచిత్రకముమూలంబుల్ రసంబుం గలిం
గలియ న్నూఱియు బిళ్ళఁ జేసి యెదుటన్ గాడ్పారఁగా నిచ్చి యి
మ్ముల నాబిళ్ళను గుండలోపలను సాముద్రింబుపైఁ బెట్టి యిం
పలరన్ వండిన రెండుజాములకు భస్మం బౌను శంఖాకృతిన్ ౩౧

తా. తెల్లాముదపువేళ్ళు, ఉమ్మెత్తవేళ్లు, చిత్రమూలపువేళ్లుఁ దెచ్చి పైచర్మము పాదరసముతోఁ జేర్చి కలితో నూఱి బిళ్లఁ జేసి యాబిళ్లనారబెట్టి యద్దాని నొకకుండలో నుప్పుపోసి దాని నందుంచి ఆకుండపై మఱియొకకుండను మూసి సందు లేక మట్టిపూసి యారఁబెట్టి రెండుజాములు వండినయెడఁ దెల్లనిశంఖమువగిది భస్మమౌను. ఈరసమునకు మఱికొన్నివిధానములుగూడ సంస్కృతమునఁగలవు కాని వానిమున్నింటి కంటె నీవిధానము మిక్కిలియోగ్యమైనది కావున నిటవానినుదహరింపలేదు.

గీ. పారదముఁ బటికయును సైంధవముఁ గలిపి
పూర్వభాగాభివృద్ధిగాఁ బూన్చి కలిని

మెండుగా నూఱె యొకజాము వండ నూర్ధ్వ
పాతనంబున సూతంబు భస్మమౌను గి౨

తా. పూర్వభాగాభివృద్ధి యన మొదటిభాగమునరెట్టింపని భావము అనఁగా నొకపాలు పారదము (పాదరసము) రెండుపాళ్ళు పటిక నాలుగుపాళ్ళు సైంధవలవణము గూర్చి కలితో నూఱె యాముద్ద నొకకుండ కడుగుభాగమునఁ బూసి దానిపై మఱి యొకకుండ నుంచి రెంటిసందున మట్టిపూఁత పెట్టి యెండనిచ్చి యొకజామూర్ధ్వపాతన యంత్రమున వండునెడ రసము భస్మ మగును.

## రసభస్మవిధానము.

సీ. ప్రత్యేకమును సూతభస్మంబు నోమంబు
వెల్లుల్లి మహిసాక్షి తెల్లకాఁచు
నిమ్మమెత్తెత్తు నన్నిఁటియెత్తు బెల్లంబుఁ
గలియమర్దనఁ జేసి కడకుఁదీసి
యేడుదినంబుల కెనయఁగఁ బదునాల్గు
మాత్రలుగాఁ జేసి మాపు రేపు
దిగమ్రింగి తొమ్మిదిదినముల స్నాతుఁడై
మఱియేమిముట్టక మండలంబు
గీ. కందిపప్పునుయన్నంబు కాఁకనీళ్లు
చప్పిడిగఁ జేసి బైటసంచార ముడిగి
యున్నజనులకు రోగంబు లుండ వెఱచు
దేహములు కాంతియుతము లై లోహములగు. గి3

తా. రసభస్మము ఓమము వెల్లుల్లి మైసాక్షి తెల్లకాఁచు నిరువదియొనిమిదిగురి గింజలుయెత్తుగ నొక్కొక్కటి తీసికలిపి నూఱి కలియనూఱినదాని పరిమాణమునకు సరిగఁ బెల్లము వైచి మఱల కలయనూఱి యది పదియాఱుమాత్రలఁ జేసి ఉదయము నస్తమయము నొక్కొక్కమాత్ర నేడుదినములు సేవించి తొమ్మిదవనాడు జలకమాడి నాఁడుమొదలు నలువదిదినములు కందిపప్పు అన్నము రొట్టెఁవేడినీరుఁ దప్ప మఱియొం డేదియుఁ దినక చప్పిడిపథ్యముతోనుండి బైటకుసంచరింపక యెండఁబడక యింటనుం డవలెను. అట్లు నడచువారు రోగములేనివారై మంచిశరీరకాంతియు లోహమునకువలె మిక్కిలిబలమును గలిగి యుందురు.



## రసమువారించురుజలు.

మ. గళరోగంబులు వాతముల్ వ్రణములున్ గండంబులున్ గుల్మముల్
ప్రళయంబైనసవాయిరంగులురు శోఫశ్వాసముల్ కాసముల్
దలఁప న్మిక్కిలిదంతబాధలును శీతం బాదిగా మాన్పి ని
ర్మల మౌ కాంతిని జేయుఁ బాదరసభస్మం బెందుమౌనీశ్వరాగ్రణీ

తా. ఓమునిశ్రేష్ఠుఁడా! ఈరసభస్మము గళరోగముల వాతరోగముల వ్రణముల గండమాలల గుల్మరోగముల సవాయిరోగముల ఫిరంగిరోగముల నంజురోగముల శ్వాసరోగముల కాసరోగముల దంతబాధల శీతబాధలు మఱియు నానావ్యాధుల బోఁగొట్టి శరీరమునకు నిర్మలమైనకాంతి నొసంగును.

సీ. అపరబుద్ధిని నరుం డవపథ్య మొనరింప
సూతంబు కోపంబుచేతఁ గలఁగి
వాతంబుఁ బుట్టించు వాంతులఁ గల్పించు
మొగిఁ గాళ్ళజేతుల మోర్లునాటుఁ
బరుగులఁ బెట్టించు భ్రమయించుఁ జిత్తంబు
దేహంబు పగుల విదాహ మొదవు
నటుఁ గాన గంధకం బమరఁ దమల పాకు
గుమ్మడినీరును నిమ్మకాయ
గీ. జీరకము గూడపాలయుఁ జేఁతరాసి
తీఁగముప్పంచిరసమును దియ్యపెరుఁగు
నన్నమును బెట్టి పేడయు క్కమరవైన
రసము విఱుగును రోగముల్ విసిగిపోవు. గిగి

తా. రసమును సేవించినవాఁ డవపథ్యము సేయునెడ వాతరోగము బుట్టును. వాంతులు గలుగును కాళ్ళకుఁ జేతులకు మోర్లు దిగును పరుగుబెట్టించును. మతిచలించును. దేహము బీటలువారును. విదాహము పుట్టును కావున వాని నివారించుటకు గంధకము తమలపాకు గుమ్మడికాయనీరు నిమ్మకాయ జీలకఱ్ఱ గూడపాల చేఁతరాసికూర తీఁగముప్పంచిరసము తియ్యనిపెరుఁగు నను రోగముడులలో దేనినైనఁబెట్టుటయు, నుడికిం

చిన పేడతో శరీరమంతయుఁ గాఁచుటయుఁ జేయవలయును. అట్లుచేసినయెడరసదోష ముడుగును. పేడనీరు ద్రాగనిచ్చుటకూడ మఱికొందఱిమతము.

గీ. మందులను మానకుండినసందు నెఱిఁగి
చక్కఁ దినిపించి యైనను నుక్క నైనఁ
బదిలముగ నుంచి చప్పిడి కుడుగుపఱిచి
మాన్పఁ దగు దాని శాస్త్రసమ్మతిగ బుధులు. ౫౬

తా. పైనివివరించినవిరుగుడుమందులవలన రసదోషము పోకుండినయెడల దాని కారణ మరసి తగినవి యనఁగా రసమును హరించునౌషధములఁ బ్రయోగించి కొని మిక్కిలియుక్కగల గదిలో నుంచి చప్పిడిపథ్య మిడుచు స్వేదనవిధిఁ జేసి గానిరసదోషము నివారింపవలెను.

రసబంధనవిధి.

సీసమాలిక. సూతంబు బద్ధ మారీతి నీ కెఱిఁగింతు
నవని శ్వేతాఖ్యంబు లైనగురుజ
దింటెన మోదుగ దేవదా రిఱుకు
నర్ణవల్ జిల్లేడు నిర్ణయముగ
నంకోల కంటకార్కములనఁ బది గల
వీచెట్లపూవుల విత్తుల మఱి
కేసరముల సరి చేసి వేర్వేఱుగాఁ
బొడిచేసి తత్త్వగంబువులచేత
నూఱించి మఱియజాక్షీరంబుచే నూఱి
యాముద్దసూర్యపుటాగ్ని చేతఁ
దైలంబుఁ దులమెత్తుఁ దగఁ దీసి సూతంబు
పలమెత్తు మూసలోపలను బెట్టి
తైలంబు క్రింద మీఁదట నుంచి మాని యై
శుభముహూర్తమునందు శుద్ధితోడ

గీ. నొకముహూర్తము నగ్నిలో నునిచి వండ
బారదం బునమోఘమై బద్ధ మగును



దానిమహిమంబు నెన్నఁగా స్థాణునకును
నలవి గాకుండు మానికులాగ్రగణ్య. ౫౭

ఈరస బంధనవిధులు రసప్రదీపిక మున్నగుసంస్కృతగ్రంథములం దనేకముగఁ జెప్పఁబడియున్నవి. కొందఱుసిరువదియైదనియు మఱికొందఱు తిరువదియా అనియుఁ దమతమయనుభవమునుబట్టి తమగ్రంథములలో వ్రాసియున్నారు. కాలముగడచినకొలఁది కొన్నివైద్యులప్రచారమున నంతరించి యుండుటచే నిక్కడవి ప్రకృతమున నున్నవియె యుదాహరించి యున్నాఁడు. సాధించినకొలఁది యంతము లేనివిధులు బుద్ధిమంతులకుఁ బొడకట్టుచుండును కావున నిక్కడి «ఈశ్వరునకైన రసబంధనవిధు లెన్నశక్యముగా దనిమాత్రము నుడివి తనకు సమంజసము లని తోఁచినవానిని వివరించియున్నాఁడు.

తా. ఓమునికులతిలకమా; ఇఁకరసబంధనవిధానము జెప్పెదవినుము. తెల్లగురిగింజ దింటెన, మోదుగ, దేవదారు, చెఱుకు, గలిజేరు, జిల్లేడు, ఊడుగ, వాకుడు కోలపాల, యనుపదిరకములచెట్లయొక్కయుఁ బువ్వులు, కేసరములు తెల్లనివిమాత్రము స్వీకరించి యీచెప్పినవానివిత్తనముల సంపాదించి వీనినన్నిఁటిని బొడిచేసి ఏజాతిచూర్ణమును ఆజాతిబెరడురసముచే నూఱి అట్లునూఱినపదిముద్దల నొకటిగఁ జేర్చి అట్లుచేర్చినముద్దను మేఁకపాలతో నూఱి ముద్దఁజేసి యెండఁబెట్టి దానినుండి తైలమును దీసి యాదైలమున నొకతుల మొకమూసలోఁ బోసి యొకపలమురస మందుఁగూర్చి యారసము మునుఁగునట్లు మఱల పైభాగమునఁ దైలమును బోసి యామూసమూతిని పెంకుతోఁ గప్పి పైనమట్టిపూఁత పూసి యెండనిచ్చి పరిశుద్ధుఁడైమంచిముహూర్తము ననితరులతో మాటలాడక ముహూర్తకాల మగ్నిలోఁబుటముపెట్టినయెడఁ పాదరసము బద్ధమై నిలుచును. ఇది సకలరోగములనువారించును. దీనిమహిమ నీశ్వరుఁ డైనను వర్ణింపఁ జాలఁడు. వైద్యులు రసమునఁ జాగ్రత్తగ శాస్త్రమునఁజెప్పినవిధమువునశుద్ధిఁజేసి ప్రయోగించినయెడల నివారణ కానిరోగము లుండవనియుఁ దమయనుభవము ననుసరించి మిక్కిలిసేర్పుతోఁ బ్రయోగించుట యొప్పిద మనియు శాస్త్రకారులమతము.

ఆశ్వాసాంతము.

మాలిని. అగణితమణిభూషా యార్తదాసాళిపోషా
జగదభినవయూపా సర్వతీక్ష్ణప్రతాపా
ఖగనిరతతురంగా కౌస్తుభోద్భాసితాంగా
నిగమనుతచరిత్రా నీలమేఘాభిగాత్రా. ౫౮

తా. ఇక్కడి విశేషణములతోఁ దనయున్నట్టైన మగు మహావిష్ణువు నీపద్యములో స్తుతించి యున్నాఁడు.

గద్య — ఇది శ్రీమద్వైద్యవిద్యావినోద శ్రీవత్సగోత్రపవిత్ర వేదాంతాచార్యపుత్ర లక్ష్మీనృసింహ ప్రసాదలబ్ధకవితాచాతుర్య ముడుంబ వేంకటాచార్యప్రణీత మైనరసప్రదీపిక యనువైద్యశాస్త్రమునందుఁ బాదరసోత్పత్తియుఁ దత్ప్రభావంబును ద్వాదశదోషనిర్ణయంబును దచ్ఛుద్ధిప్రకారంబును దదంతర్గతరససంభవప్రభావంబును సిందూరభేదంబును దత్పాకప్రమాణంబును రసభస్మప్రకారంబును దత్సేవావిధానంబును రసఘుటికాదిబంధనంబులు నున్నయది ప్రథమాశ్వాసము సమాప్తము.

# రసప్రదీపిక.

## ద్వితీయాశ్వాసము.

క. శ్రీలక్ష్మీలీలాదివి
లోల! మహౌదార్యచారులోచన కవితా!
పాలితమునిజన సద్గుణ
శీలా వేదాద్రినారసింహ మహాత్మా ౧

వ. అవధరింపు మశ్వినులు ధన్వంతరికిఁ జెప్పినప్రకారంబున నగస్త్యుం డాత్రేయున కిట్లనియె. ౨

### అభ్రకముగంధకము.

తే. అత్రినందన శంభువీర్యాఖ్య మైన
పారదోత్పత్తి సూక్ష్మరూపంబుగాను
దెలియఁ జెప్పితిఁ బార్వతీదేవి దైన
యారజోవిధ మెల్లను నవధరింపు. 3

తా. ఓయీ ఆత్రేయ: శివుని తేజస్సగు పాదరసము యొక్క పుట్టుకయు దాని ప్రభావము మున్నగునవి సంక్షేపముగఁ దెలిపినాఁడను. ఇఁకఁ బార్వతీదేవి రజోరూపమగు నభ్రకము గంధకమును వివరించెద.

ఉ. శంకరుఁ డొక్కనాఁడు హిమశైలమునందు ననంగభూతియుం
బొంకముగాఁగఁ బూసి ఫణిభూషణముల్ ధరియించి యోజ నే
ణాంకుని బూని తాండవవిహారము సల్పుచు నుండ గౌరిమీ
నాంకశరాళిఘట్టనల కగ్గల మయ్యెను సొమ్మసిల్లుచుఁ. ౪

వ. అప్పు డారజంబు ద్వివిధంబు లై యభ్రకగంధకంబు లనం బరఁగి మహారసోపరససాధారణసరంబుల కాదు లై పాషాణనానావినోదంబులకుఁ గారణంబు లై విలసిల్లుచుండె నం దభ్రకాది మహారసంబు లెఱిఁగించెద. ౫

మహారసములు.

తే. ఘనతపోనిధి యభ్రవైక్రాంతమాక్షి
కములు విమలాఖ్యమును శైలజమును సస్య
కంబు చపలంబుమఱి రసకంబు రస మ
హారసంబులు మానికులాగ్రగణ్య. ౬

తా. ఓయాత్రేయా! అభ్రకము వైక్రాంతము మాక్షికము విమలము శిలాజ తువు తుత్థము చపలము కఘరి యనునెనిమిదియు మహారసము లనఁబడును.

అభ్రకభేదములు.

సీ. అం దభ్రకంబు శ్వేతాదివర్ణములచే
నలరునాల్గువిధంబులవనియందు
మహిఁ బినాకము నాగ మండూక వజ్రంబు
లనునవి గాఢాగ్నియందుఁ గాఁచఁ
బొరలెత్తి హీన మై పోవుఁ బినాకంబు
నాగంబు రోఁజుఁ బెన్నాగరీతి
వడిఁ గప్పవలె గంతు లిడును మండూకంబు
వజ్రంబు స్వచ్ఛభావముననుండు
గీ. ఘనపినాకంబు మల మరికట్టి చంపు
నలనకుష్ఠువుఁ జేయు నాగాభ్రకంబు
శస్త్రములచేతనైన నసాధ్య మైన
నశ్మరిని జేయు మండుకాఖ్యాభ్రకంబు. ౭

తా. మహారసముల కాద్య మైనది యగునభ్రకము శ్వేతాదివర్ణంబుల నాల్గు విధంబు లై పినాకము, నాగము, మండూకము వజ్రము నని వ్యవహరింపఁబడు చుండు ననియు, వీనిలో నిప్పుమీద నుంచి గాఁచినయెడల బొరలెత్తిననశించునది పినాక మనియు, పామువలె బుసకొట్టునది నాగ మనియు, గప్పవలె నెగరునది మండూక మనియు, స్వచ్ఛభావమున నుండునది వజ్ర మనియు, నెఱుంగ నగును. శ్వేతాదివర్ణం బుల ననుటలో నొక్కొక్కవర్ణమునందె పినాకాదిభేదములు నాలు గని కొంద అను చున్నారు. పినాకాదిభేదములు జాతు లనియు నొక్కొక్కజాతియందు శ్వేతాదివర్ణం



బులు నాలు గనియు నివిగుణముల నెఱుంగుట కుపయుక్తము లైన వనియు మఱి కొంద అనుచున్నారు. ఇది యాధునికమతము. పూర్వు లెవ్వరు శ్వేతాదివర్ణంబులు పినాకాదిభేదంబులు విడిగావర్ణించియుండ లేదు. కాఁబట్టి నీకవవి శ్వేతాదులకు పినా కాదులు పర్యాయనామములుగ వాడియున్నాఁడు. పినాకము మలబద్ధము గలుగఁజేసి చంపును. నాగాభ్రకము కుష్ఠువును గలుగఁజేయును శస్త్రముచే నైనను సాధ్య ము కానియశ్మరీరోగమును మండూకాభ్రకము గలుగఁజేయును.

క. మునిపుంగవ వజ్రాభ్రక
మనుదినమును సేవఁ జేయునట్టిజనంబుల్
ఘనరోగంబులఁ బాయుచు
మనుదురు దేహములు లోహమయములు గాఁగన్ ౮

తా. ఆత్రేయమునీ! వజ్రాభ్రకము ననుదినము సేవించుటవలనసకలరోగములు తొలఁగిపోవును. దానంజేసి లోహమయము లైనయట్లు శరీరములు దృఢము లై మిక్కిలి బలముఁ గలిగి యుందురు.

సీ. వజ్రాభ్రకము కృష్ణవర్ణంబు మెత్తగాఁ
బొడిజేసి కలిలోన బోసి వడ్లుఁ
గలిపి గొంగలిని చేకొలఁదిని వడపోసి
పదునార్చి జిల్లేడుపాలచేత
నూఱుచు బిళ్ళగాల్పాఱుపుచాక్రిందఁ
బైనఁ జిల్లేడాకు పఱచి యొడు
గజపుటంబుల వటక్వాథంబుచే మూఁడు
పుటముల నభ్రంబు పొలుపుమిగులు
గీ. మఱియొకవిధంబు వినుము కుమారిరసము
మేకనెత్తురు గంగరావాకు దుగ్ధ
త్రియము వటశృంగముల నృమూత్రమున నూఱి
పుటములయ బెట్టన మృతినొంది పొలుపుఁగనును. ౯

తా. వజ్రాభ్రకము నల్లనిది మెత్తగ నూఱి పొడిచేసి కలిపోసి యందుధాన్య ము కలిపి గొంగళిలో...

కనంబడును. ఆపాడిని జిల్లేడుపాలతో నూఱి బిళ్ళగాఁ జేసి యారనిచ్చి ఆబిళ్లకిరుప్రక్కల జిల్లేడాకు లుంచి మట్టిమూఁకుడున నుంచి దానిపై నింకొకమూఁకుడుంచి రెంటికి గుడ్డజుట్టి పైని మన్నుపూసి తడియాఱినపిదప గజపుటము వేయవలయును. ఇట్లు జిల్లేడుపాలతో నూఱి యేడుసారులు గజపుటము బెట్టి యనంతరము, మఱ్ఱియూడలరసము బోసి నూఱి మూఁడుగజపుటములు బెట్టవలయును. అట్లుచేసినయభ్రకము మిక్కిలి యుపయుక్తమైనభస్మ మగును. మఱియు కలబందరసము, మేఁకనెత్తురు, గంగరావాకురసము, ఆవుపాలు గేదెపాలు మేఁకపాలు,మఱ్ఱిమొగ్గలు, వీనిని నరమూత్రముతో నాలుగజపుటములు బెట్టినయెడల శుభ్రముగ నభ్రకము భస్మమగును. మఱియుఁ గుక్కపొగాకురసముతో నభ్రకము నూఱి పదిపుటములు పెట్టిన భస్మ మగు నని కొందఱుమతము.

చ. ఘృతమును శొంఠి పిప్పలి మిరెంబులతోడను నభ్రకంబు సం
తతమును జిన్నమెత్తుఁ గొన దారుణ మౌ కఫవాతపిత్తసం
యుతగ్రహణిక్షయంబుల వియుక్తప్రమేహగుదాంకురంబులన్
గతముగఁ జేసి దీపనముఁ గల్గఁగఁ జేయు నమోఘవీర్యమై. ౧౦

తా. నేయి శొంఠి పిప్పళ్ళు మిరియములు వీనియనుపానమున నభ్రకభస్మము పూటకుఁ జిన్నమెత్తుమోతాదు సేవించునెడఁ గఫము వాతము పిత్తము వీనిమూఁటివలన గలిగినగ్రహణి క్షయరోగము ప్రమేహము మున్నగువ్యాధులు నశించును. మఱియు నమోఘవీర్యసంపద గలిగి దీపనశక్తి విజృంభించును.

## వైక్రాంతభస్మవిధానము.

క. విను వైక్రాంతము పక్షము
లెనిమిదికోణంబు లాఱు నెనిమిదియంచుల్
తనరఁగ నష్టవిధంబుల
ఘనవర్ణము గలిగి బరువుఁ గల దై యొప్పున్. ౧౧

తా. వైక్రాంతము భాగము లెనిమిదియు నంచు లెనిమిదియు మూల లాఱును గలిగి యుండును. మఱియుఁ దెలుపు, నెఱుపు, పసపు నీలిమ, పలువన్నెలు, పావురపురంగు, మేఘవర్ణము నలుపుఁగలిగి యుండును. మిక్కిలిబరువుగ నుండును.

సీ. ఉలవకట్టున దినం బుడికించికొలిమిలోఁ
గాఁచి మూత్రములోనఁ గలిపిమఱియు



నిమ్మరసము గంధకమ్మున నెనిమిది
పుటముల భస్మ మై పొలుపుమిగుల
వజ్రంబునకు సాటి వచ్చువైక్రాంతంబు
విడవచ్చు వజ్రంబు లిడెడుచోట్ల
ననుపానయుక్తిని దినమువైక్రాంతంబుఁ
బూటకు వల్లంబుఁబుచ్చుకొన్న

గీ. నాయురారోగ్యకరము వీర్యాభివృద్ధి
గలిగి రోగంబు లెల్లను దొలఁగఁ జేయు
నరుచి నణఁగించు క్షయయును నపహరించుఁ
బీడలను బాపు జనులకుఁ బ్రియ మొనర్చు. ౧౨

తా. ఉలవకట్టుతో వైక్రాంతము నొకదిన ముడికించి తరువాత కొలిమిలోఁ బెట్టి కాల్చి గోమూత్రములో నుంచి పరిశుద్ధిఁ జేయనగు. అనంతర మది గంధకమున నిమ్మపండ్లరసమున మర్దించి నెనిమిదిపుటములఁ బెట్టిన భస్మ మగును. అంత నిది వజ్రముతో సమ మగుటచే వజ్ర ముపయోగించునెడ దీని నుపయోగించిన వజ్రము చేయు నంతపని యిది చేయును. రోగమునకుఁ దగినరీతి ననుపానముతో ననుదినముఁ జిన్నమెత్తుమోతాదు నీభస్మము సేవించిన సకలరోగములు నశించి యాయురారోగ్యవీర్యాభివృద్ధులధికము లగును. అరుచి క్షయ మున్నగునవి బోఁగార్చి జనులకుఁ బ్రియ మొనఁగూర్చును.

## మాక్షికశుద్ధి.

సీ. ధర మాక్షికము ద్వివిధం బగు హేమమా
క్షికమును దారమాక్షికము నఁగ
హేమమాక్షిక మర్ధహేమాభ మై యొప్పుఁ
దారమాక్షికము రజతప్రభముఁ
రంభాద్రవం బమ్లరసము కుళుత్థకో
ద్రవకటితైలగోమూత్రముగూర్చి
కందలోపల మాక్షికమును బెట్టుచును యం
త్రంబున వండ దోషంబులడఁగు

గీ. నాముదముచేత గలుపుఁగా లమరఁ దీర్చి
మాతులుంగరసంబున మాక్షికంబు
సైంధవము లెస్స మర్దించి సరవిలోహ
పాత్రమున నుంపఁ బరిశుద్ధభస్మ మగును. ౧౩

తా. హేమమాక్షికము, తారమాక్షికము నని మాక్షికము ద్వివిధం బయి యుండు నందు హేమమాక్షికము బంగారువన్నెలో సగమువన్నె గలిగియుండును. తారమాక్షికము వెండివన్నె గలది యై యుండును. (ఈమాక్షికమును అమ్లవర్గము చింతమున్నగుపులుసుపదార్థముల నిదివఱకు వ్రాసియుంటిమి.) అరటిదుంపరసము నరమూత్రము ననువీనితో నులవలు అల్లె మిరియములు పిప్పళ్లు సొంతి వీనినిసమభాగములుగ జేర్చి రసముఁ దీసి వీనిరసముతోను గూర్చి దొలిచినయొకకందగడ్డలో నుంచి డోలాయంత్రమున వండిన దోషము పోయి శుద్ధి యగును. అనంతరము దీని నాముదముతో నూటి నాలుగువరాహపుటములఁబెట్టి దానికి సమముగ సైంధవలవణముఁగూర్చి మాదీఫల రసమున మర్దించిలోహపాత్రిలోనుంచి పుటమునైచినయెడల శుద్ధ మైనభస్మ మగును.

క. నిరతము మాక్షికభస్మము
సరసత సేవింప రుజ విషాదము లణగున్
ధరఁ గలరసాయనాగ్రి
సర మై రసమునకు బ్రాణసమ మై యుండున్. ౧౪

తా. మాక్షికభస్మము ననుదినము తగినరీతిని మోతాదు నియమించి సేవించునెడ విషదోషములు నితరము లైనవ్యాధులు నణఁగును. మఱియు సర్వరసాయనములలో నిది శ్రేష్ఠము గావున రసమునకుఁ బ్రాణమువంటిది.

(విమలవిధానము)

క. విను విమలము త్రివిధం బై
కనుపట్టును హేమతారకాంస్యాఖ్యలచే
దనరుచు వర్తుల మై మెఱు
పును నంచును గలిగి కోణములతో నొప్పున్. ౧౫

తా. హేమవిమలము, తారవిమలము, కాంస్యవిమలము, నని విమలము త్రివిధం బై యుండు. హేమము బంగరువలె తారము వెండివలె కాంస్యము కంచువలె కాంతిఁ గలిగి గుండ్ర నై మెఱయుచు నంచులు పలకలుగలిగి యుండును.



తే. వరుసతోడుత విమలము వావిలాకు
రసమునను జాము వండినఁ బొసఁగు శుద్ధి
గంధకము నిమ్మపులుసునఁ గలియనూఱి
పదిపుటంబులఁ దేల్చిన భస్మ మగును. ౧౬

తా. ఈవిమలము వావిలాకురసమున నొకజాము వండిన భస్మ మగును. గంధకము నిమ్మపులుసు దీనితోఁ జేర్చినూఱి పదిపుటంబులు పెట్టిన భస్మ మగును. మఱియు శోధనపదార్థములు గలిజేరు, నష్టపరముమారణపదార్థములు గోమూత్రము ననియు మూలకారకునిమతము.

చ. అమరఁ గటుత్రయత్రిఫల మాపటఁ జూర్ణముఁ జేసి నేతితో
విమలముఁ జిన్నమెత్తును బ్రిపీణతఁ గొన్నను బాండుపైత్యవి
భ్రమశ్వయథుజ్వరక్షయ లపారఁపువాతప్రమేహకుష్ఠవుల్
కొమరుగ మాన్పి మానవులకున్ బల మిచ్చు నమోఘవీర్య మై ౧౭

తా. కరకతాడిరయు సిరిక లనుత్రిఫలములు, సొంతిపిప్పలిమిరియము లనుకటుత్రయముఁ జూర్ణముఁ జేసి తగురీతి గ్రహించి చిన్నమెత్త విమలభస్మమును జేర్చి యావునేతితో రంగరించి ప్రతిదినము రెండుపూటలు సేవించునెడ పాండురోగములు, పైత్యవికారములు, నజ్జులు, జ్వరములు, క్షయరోగములు, వాతములు, ప్రమేహములు, కుష్ఠవులు, మున్నగునవి నశించును. మనుజునిశరీరమునకు బల మిచ్చును.

శిలాజిత్తు.

సీ. విను శిలాజితు రెండువిధము లై విలసిల్లు
బరు వైనయెండచేఁ బర్వతములు
పగిలి నిర్యాసంబు ప్రభవింప గోమూత్ర
కర్పూరకాఖ్య మై గణుతికెక్కు
గోమూత్రకాఖ్యము గుణములచేఁ బ్రసి
ద్ధి నిడిన నిర్ధూమ మై చెడక నిలుచు
జల మంటకుండును శిలజంబు భృంగగో
మూత్రత్రిఫలరసమునను నూఱి

గీ. యినుపమూఁకుటిలో నుంచ నొనరు శుద్ధి
గంధతాళమనశ్శిలల్ కలయ మాది
ఫలరసంబున నూఱి యేర్పడఁగ నష్ట
పుటము లిడినను భస్మ మౌఁ గుటిల మెసలి. ౧౭

తా. బీరెండచేఁ గరిగిన శైలపర్వతములు పగిలి దానినుండి జిగురు స్రవించును. అదియె శిలాజిత్తు. గోమూత్రశిలాజిత్తు కర్పూరశిలాజిత్తు నని రెండువిధము లై యుండును. ఇది నిప్పంటించిన కాలిపోవక తొంటిరూపముగ నుండినను నీటిలో వైచిన నీ రంటకుండినను శ్రేష్ఠము. ఈశిలాజిత్తు గుంటకలగరాకురసమునను, ఆవుపంచితమునను త్రిఫలములరసములను నూఱి యినుపమూఁకుడులో నుంచిన శుద్ధి యగును. తరువాత శుద్ధ మైనశిలాజిత్తును తాళకము గంధకము మణిశ్శిల మున్నగువానితోఁ జేర్చి మాదీఫలరసమున నూఱి యెనిమిదిపుటములు పెట్టిన భస్మ మగును.

మ. దినము న్నడ్డిగయెత్తు శైలజముప్రీ తింబుచ్చుకొన్నట్టివా
రనయంబుల్ క్షయపాండుమేహగుదజం బగ్న్యగ్నిమాంద్యంబులన్
ఘనకృచ్ఛ్రోద రగుల్మశూలలును రక్తగ్రంథులు న్మాన్చి మే
లొనరం దుష్టియుఁ బుష్టియున్ బలము నాయుష్యం బొనం
గూర్చెడున్. ౧౮

తా. అనుదినము వడ్డిగెత్తు శిలాజిత్తుభస్మమును రెండుపూటలు సేవించునెడ క్షయ పాండు మేహ వ్యాధులు మూలవ్యాధి అగ్నిమాంద్యము మూత్రకృచ్ఛ్రములు మహోదరములు గుల్మములు శూలలు నశించి శరీరమునకుఁ బుష్టియుఁ దుష్టియు బలము నాయువుఁ గలిగి జనులు సుఖింతురు.

## మైలతుత్తము.

సీ. ధరణి మాయూరతుత్తము మైలుతుత్తము
సస్యకం బననొక్కసంజ్ఞనుండు
మైలతుత్తంబు శ్యామలవర్ణ మై యుండు
మాయూరకంఠాభ మగుచు నెగడి
తామ్రగర్భంబు నై తగ మృదు వై యున్న
సస్యకం బది దధిసరగ నూఱి



నిప్పటిగాఁ జేసి నీరార్చి యగ్నిపై
లోష్టాన నేఁడుమాఱులునుగాచ

గీ. నమల మౌ నది యౌషధమందుఁ బెట్ట
విషము నిరసించు శూలలకస రణంచు
నామ్లపిత్తంబు హృద్గద లణఁచి కుష్ఠు
శ్వాసకాసలఁ బోకార్చు సంయమీంద్ర. ౨౦

తా. మైలతుత్తమునకు మాయూరతుత్థము సస్యకమునని నామేతరములు గలవు. ఇది శ్యామలవర్ణమునఁ బ్రకాశించును. దీనియందు రాగి యుండును. ఈమైలతుత్తము నావుపెరుగుతో మెత్తగ నూఱి బిళ్ళచలె చేసి యెండించి మూఁకుడులోఁబెట్టి పైన నొకమూఁకు డుంచి రేఁటికి మన్ను పూసి యేడుమారులు పుటము బెట్టునెడ నిర్మలమగును. దీనిని సేవించునెడ విషదోషములు శూలలు ఆమ్లపిత్తములు, హృదయరోగములు కుష్ఠము శ్వాసలు కాసలు నశించును మఱియు నీమైలతుత్తమును తేనె వెలిగారముతో నూఱి మూఁడుదినములు పుటము బెట్టిన శుద్ధి యగు ననియు, గంధకము వెలిగారము జేర్చి నిమ్మపులుసుతో మర్దించి మూసలోఁ బెట్టి కుక్కుటపుటము బెట్టిన భస్మ మగు ననియుఁ గొందఱిమతము.

## చపలము.

సీ. చపలంబు పటికంబుచాయ నాఱుచుల
బరువును మెఱుఁగు నేర్పడఁగనుండు
నది మూసలోఁ బెట్టి పొదిగి సున్నపురాళ్ల
పుట మున జలమును బోసి తీయ
బరిశుద్ధ మై రసబంధంబు గావించు
నను పానవశమున జనులు గొన్నఁ
బ్రబలంబు లౌవాతపైత్యకఫాదిదో
షములచేఁ బుట్టుదోషముల నణఁచు

గీ. నధికవీర్యాభివృద్ధి యై యౌఁక లిచ్చుఁ
గ్రియలు సమకూర్చు జనులకుఁ బ్రియ మొనర్చు

బహుఫలమహిమంబుఁ జెప్పఁగాఁ జాల నింక
మహితగుణసాంద్ర యాత్రేయమానిచంద్ర. ౨౧

తా. స్ఫటికమువలె తెల్లనై యాఱంచులు గలిగి చపల ముండును. బరువును మెఱుఁగును గలిగి యుండును. దీని నోకముసఁగో నుంచి సున్నఁపురాళ్ళనడుమ నుంచి పుటము బెట్టి నీళ్ళపోసినయెడఁ జరిసున్నము నగును. రసబంధన మగును. అనుపానభేదములఁ దెలిసికొని సేవించునెడ వాతపిత్తకఫదోషములవలనఁ గలిగిన సకలదోషములు నణఁగిపోవును. ఆఁకలి నిచ్చును. వీర్యవృద్ధి జేయును.

(కఫరి) రసకము.

సీ. రసకనామంబునఁ బొసఁగును కఫరి దు
ర్దళకారవేల్లభేదములచేత
దళయుక్త మగును దుర్దళము నిర్దళ మౌచుఁ
గారవేల్లకమను కఫరి యొప్పుఁ
పంచగవ్యము నిమ్మపండ్లరసంబును
కాంజికనరమూత్రికములఁ గూర్చి
యత్నంబుతోఁడను యంత్రాగ్ని వండించి
కడమవియును కఫరి కాంజితోఁడ

గీ. నేడుమారులకును శుద్ధి యొసఁగు నదియు
సూతలోహంబులకు మేలుఁ జూపు మందు,
గ్రిములనేత్రరోగంబులఁ గ్రిందుపఱచు
వాతకఫమేహజ్వరయక్షఘాత లణఁచు. ౨౨

తా. కఫరి దుర్దళము కారవేల్లము నని ద్వివిధం బయి యుండు, దీనిగోమూత్రము గోమయము, గోక్షీరము గోదధి గోఘృతము ననుపంచగవ్యములు, నిమ్మపండ్లరసము కాంజికము నరమూత్రముఁ జేర్చి డోలాయంత్రమున వండవలెను. కఫరిని కడమదినునులను కాంజికముతో నేడుమారులు స్వేదనము జేయునెడ శుద్ధి యగును. ఇది రసలోహంబులకు మేలు జూపును. క్రిమిరోగములు నేత్రరోగములు వాతరోగములు కఫరోగములు మేహజ్వరములు రాజయక్ష్మములు నిదిసేవించునెడలణఁగిపోవును,



క. మునివర మహారసంబులు
వినిపించితి శుద్ధిగుణము విఖ్యాతంబుగ్
విను మింక నుపరసంబుల
ననఘా నామదికిఁ దోఁచినట్లెఱిఁగింతుగ్. ౨౩

తా ఓమునివరా ! మహారసంబులఁ దెలిపితిని వాని శుద్ధులున్నగునవి తెలిపితిని ఇఁక నుపరసంబులఁ దెలుపుచున్నాను.

ఉపరసంబులు.

తే. గంధగైరిక కాసీసకాంక్షికమ్ము
లమరఁ దాళకము మనశ్శిలాంజనములు
నొనరఁ గంకుష్ఠకముతోఁడ నుర్విలోన
నుపరసంబు లనంగ మహోపకార. ౨౪

తా. గంధకము గైరికము కాసీసము కాంక్షికము తాళకము మణిశిల అంజనము కంకుష్టము నని యుపరసంబు లెనిమిది విధములు.

గంధకము.

సీ. విను గంధకము నాల్గువిధము లౌ శ్వేతాది
వర్ణభేదములచే వసుధలోన
శ్వేతంబు బలపంబు రీతి నుండును లోహ
మారణంబుల కెల్లఁ గారణంబు
రక్తవర్ణం బది రక్తధాతుకవాద
విద్యల కెల్లఁ బ్రావీణ్య మొసఁగు
నతిదుర్లభంబు నీలాఖ్యంబు రుగ్జరా
మృత్యుబాధ లణంచు సత్యముగను

గీ. పచ్చనై చిల్కఱెక్కలపగిది నుండు
గంధకం బమృతశిల యన గణన కెక్కి
శుద్ధిఁ బొందినఁ గార్యసంసిద్ధిఁ జేయు
ముదిమిఁ దొలఁగించు మృత్యువుమద మణంచు. ౨౫

తా, తెలుపు, యెఱుపు, నలుపు, పచ్చన, గలనాలుగు విధములగంధక ముండును. తెల్లనిది బలపమువలెనుండి లోహములను భస్మము చేయుటకుఁ బనికివచ్చును. ఎఱ్ఱనిది రసవాదములయందు నుపయుక్తమగును. నల్లనిది దొరకుట దుర్లభము, ఇది సకలరుజలు ముదిమి యకాలమరణము లేకుండఁ జేయును. చిలుకరెక్కలవలె పచ్చగ నుండుగంధకము, అమృతశిల (దీనిని అమరశిల యనియును నమలసార మనియు వాడుదురు) యనుపేరఁ బరఁగును. దీనిని శుద్ధిజేసి సేవించుచుండెడ ముదిమి యకాలమృత్యువులేకుండ జేయును.

క. కలబంద మొగలిచన్నులుఁ
గలగరయును నడ్డరసము గలిజేరును నే
ర్నులకరసంబులతోఁడను
గలిపాలను శుద్ధిఁ జెందు గంధకము భువిన్. ౨౬

తా. కలబంద, మొగలిచన్నులు, గుంటకలగ, అడ్డసరము గలిజేరు ములక మున్నగు నీయారింటిరసమును కాంజికము పాలును గంధకమును శుద్ధిజేయుట కుపయోగించును.

తే. భాండమున రస మిడి మీఁద బట్టగట్టి
గంధకము నుంచి మూఁకుడు గదియ మూసి
పుడమిలో నుంచి మీఁదటఁ బుటము నిడినఁ
కుండలోఁ జారు బంగారు గుండ్లరీతి. ౨౭

తా. పైపద్యమునఁ జెప్పినగంధకశుద్ధిరసములలో నేదినైన నొకటి కుండలోఁ బోసి వాసెనఁ గట్టి యందుగంధకచూర్ణ మిడి దానిపై నొకమూఁకుడు మూసియాకుండనుభూమిలో నంచువరకు బూడ్చి మూసినమూఁకుడుపైఁ బుటముపెట్టునెడ వాసెనలో నుంచినగంధకముకరగి శుద్ధమై కుండలోనిరసములో బంగారుగుండ్లవలె పడియుండును.

క. గంధకము శుద్ధిఁ జేయక
మందుగ సేవింపఁ దేజమును బలిమియు నా
చందమును జెఱుచు రుజములు
క్రిందుకొనుం బైత్యదాహకంపము లోదవన్. ౨౮



తా. శుద్ధజేయనిగంధకము సేవించునెడ తేజము బలము శరీరము జెరుచును. రోగములు పుట్టును. దేహమున మంటలు పైత్యము వణఁకుఁ బుట్టును.

సీ. త్రిఫలచూర్ణము నేయి తేనె లవంగముల్
గలిపి వైద్యులు యుక్తిబలముచేత
పార్వతీపుష్పసంభవ మైనగంధము
సేవఁ జేసినఁ గార్యసిద్ధి యగును
దృష్టి పుష్టి బలంబు దీర్ఘాయువును వీర్య
బలమును దీపనపాచనములు
కలిగించుఁ గుష్ఠంబుల్ దొలఁగించు క్షయపాండు
పరిణామశూలలఁ బరిహరించుఁ
గీ. జర్మదళములు గజ్జి విసర్పి దద్రు
రోగములఁ బాపి జనుల కారోగ్య మొసఁగు
గంధకము మేనఁ బూయంగఁ గాయశుద్ధి
గలిగి రోగంబుఁ బోకార్చి కాంతి నొసఁగు. ౨౯

తా. కరక తాడి, యుసిరిక, లనుత్రిఫలములచూర్ణము, నేయి, తేనె లవంగములు మున్నగు ననుపానములఁ దమబుద్ధిబలము ననుసరించియుఁ దమయనుభవము ననుసరించియు, వైద్యులు శుద్ధిచేసినగంధకమును రోగులకు సేవింప నిచ్చినయెడ వారుదృష్టియు, బుష్టియు బలము దీర్ఘాయువు వీర్యవృద్ధి దీపనము, పాచనముఁ గలిగి యుందురు. కుష్ఠువు, క్షయ, పాండు మున్నగురోగములు పరిణామశూలలు నశించును. శరీరమునకుఁ బూసినయెడఁ దామర గజ్జి దద్దురు మున్నగునవి పోవును. కాంతి ఆరోగ్యము కాయశుద్ధి గలిగించి రోగంబుల నశింపఁ జేయును.

సీ. గైరికములు రెండు గణుతింప స్వర్ణగై
రికము పాషాణగైరిక మనంగఁ
పాషాణగైరిక బహుదోషములకెల్లఁ
గుదురు నై స్వల్పంబు గుణము కల్గి
కనక గైరికము స్నిగ్ధంబు నై యత్యంత
రక్తమై మెఱుఁగుగా రహిఁజెలంగు

బరిశుద్ధ మగునావుపాలతో భావనల్
జేసి సేవించిన శీత మిచ్చు.

గీ. నొగరుఁ దీపియు నై యుండు దగ నణంచు
గరళముల రక్తపైత్యహిక్కల నణంచుఁ
బ్రదరములఁ బాపి రుజములఁ బరిహరించుఁ
గాన గైరికమున కెన్నఁ గలదె సాటి. 30

తా. స్వర్ణగైరికము, పాషాణగైరికము నని గైరికము రెండువిధములు. పాషాణగైరికము బహుదోషములు, స్వల్ప మైనగుణము, గలిగి యుండును. స్వర్ణగైరికము నున్న నై మిక్కిలి యొత్తుదనము గలిగి మెఱుఁగులు దేరుచుండును. దీనిని యావుపాలతో భావనచేసి సేవించినయెడ శైత్యమును గలుగఁజేయును. ఒగరుఁ దీపియుఁ గలిగి యుండును. దాహము లేకుండఁ జేయును. విషదోషముల రక్తపిత్తముల ఎక్కిళ్ళ ప్రదరరోగములఁ బాపి సకలవ్యాధుల నశింపఁ జేయును.

అన్నభేది.

సీ. కాసీస మన పుష్పకాసీస మన రెండు
విధము లై యుం డన్నభేది యెపుడు
నిమ్మపులుసు నుంచి క్రిమ్మర వేనీళ్లఁ
గడిగిన శుద్ధి నిఁగాంచునద్ది
ఉప్పు నై పుల్ల నై యొగరు నై బరువు నై
పొగవర్ణ మై పాండుభూములందు
పుట్టును సేవింపఁ బుష్పకాసీసంబు
నత్యుష్ణ మగువిషం బపహరించు

గీ. నన్న మరగించు శూలల నపహరించు
వాతకఫకుష్ఠుజ్వరయక్షఘాత లణఁచు
శ్విత్రము నణంచుఁ గేశరాశికిని మేలు
నఖిలజనములకౌకామోది యన్న భేది. 3౧

తా. కాశీసము, పుష్పకాశీసము నని యన్నభేది రెండువిధములు. కాసీసము నిమ్మపండురసమున నూఱఁబెట్టి వేఁడినీళ్ళతోఁ గడిగినయెడల శుద్ధ మగును. పాండు



భూములయందు పుష్పకాసీసము పుట్టును, పొగవర్ణము గలిగి బరువుగ నుండును. ఉప్పు, పులుపు ఒగరు గలిగి యుండును. తీక్ష్ణ మగువిషములు శూలలు వాతరోగములు కుష్ఠము కఫము జ్వరము క్షయ బొల్లి నశించును. అన్నము జీర్ణమగును. అజీర్ణము ను రూపుమాపును.

కాంతి.

సీ. మునినాథ సౌరాష్ట్ర మనెడిదేశమునందు
గని ద్రవ్య మృత్తికాకాంతి యుండు
నాకాంతియందు వరికాఖ్యయు స్ఫటికయు
నన రెండువిధము లై తనరుచుండు
స్ఫటికయుఁ జులక నై పటికరీతిని నుండు
దువరిక తామ్రకద్యుతి వహించుఁ
గలిని మర్దించి శుష్కముఁ జేయ శుచి యౌను
దేహంబు లోహంబుతీరు సేయు

గీ. నొగరు పులుసును మధుర మై యుండు నెపుడు
గరళములఁ ద్రుంచు నేత్రరోగముల నణఁచు
వాతపైత్యాదిదోషముల్ వ్రణవికార
ములును హరియించు దువరిక మునివరేణ్య. 3౨

తా. ఓమునినాథ, సౌరాష్ట్రదేశమున గనులలో మృత్తికాకాంతి దొరకును. తువరికయు స్ఫటికయు నని రెండువిధములు నిదిపలుకు చుండును. స్ఫటిక తేలికగ నుండును. తెల్లని దై పటికవలెనుండును. తువరిక రాగివలె నుండును. దీనిని కలితో నూరి యెండబెట్టిన శుద్ధి యగును. ఇది యొగరు పులుపుఁ దియ్యదనము గలిగి యుండును. ఇది సేవించునెడ విషదోషములు, నేత్రరోగములు, వాతపిత్తములు కఫములు వ్రణవికారములు నశించును. శరీరము లోహమువలె దృఢముగా నుండును

తాళకము.

సీ. తాళకము ద్వివిధం బగుఁ బత్రదా
ళకమును బిండతాళక మనంగ

బత్రితాళక మొప్పు బంగారుఁ దేకుల
పగిదిని మెఱుఁపును బరువుఁ గలిగి
తగ నుండు మఱి పిండ తాళకమరయ ని
ష్పత్రినిర్గుణమౌచువఱలుచుండు
కారవేల్లీ శిలాక్షారకూష్మాండ ర
సంబులచే శుద్ధి సంభవించుఁ

గీ. దాళకఁపుబిళ్ల నెండించి దానిమీఁదఁ
గ్రింద మోదుగుక్షారంబుఁ బొందుపఱచి
రెండుదినములు వండినఁ గుండలోన
భస్మ మై ధూమహీన మౌ భవ్యచరిత. 33

తా. పత్త్రితాళకము, పిండతాళకము నని తాళకము రెండువిధములు అందు బంగారుఁ రేకులవలె నుండి బరువు గలిగి యుండునది పత్త్రితాళక మనియు, గడ్డవలె నుండి సారహీన మై నేఁడు హారిదళ మని వ్యవహరింపఁబడునది పిండతాళక మనియుఁ బిలువఁబడును. పిండతాళకము నిష్పత్రి మై గుణహీనమై నిరుపయోగమై యుండును. కాఁకరగడ్డ శిలాక్షారము, గుమ్మడి, వీనిరసములతో డోలాయంత్రమున వేఱువేఱుగ వడకట్టి శుద్ధిఁ జేయవలయును, శుద్ధిఁజేసినతాళకఁపుబిళ్ళను ఎండఁ బెట్టి క్రిందను మీఁదను మోదుగుక్షార ముంచి కుండలోఁ బెట్టి రెండుదినములు వండిన యెడల భస్మ మగును. ఈభస్మము నిప్పుమైనుంచినఁ బొగ రాదు.

క. హారిదళము సేవఁ జేసిన
నరులకు విషపుష్ఠభూతనాశన మగుచున్
జ్వరవాతపైత్యకఫములఁ
దరుణులపుష్పము హరించుఁ దప్పక భువిలో. 34

తా. శుద్ధిఁ జేసినహారిదళము (తాళకము) విషదోషము, కుష్ఠువు భూతవికారము, జ్వరము వాతపిత్తకఫములు, స్త్రీలరజోదోషముఁ బోఁగొట్టి దృఢశరీరులఁ జేయును.

మణిశిల

సీ. కణచీరిశ్యామాంగి ఖండాఖ్యలనుగల్గి
మణిశిల త్రివిధమైమహిఁ జెలంగు



శ్యామాంగి భేదింప శ్యామ మై యొప్పారు
నతిరక్త మగుచు ఖండాఖ్య దనరుఁ
దామ్రాభ మై కాఖ్యఁ దనరుచుఁజులకనై
కణచీరి కాంతిసద్గుణము లొప్పు
దినము సేవించిన దేహంబు లోహంబుఁ
గావించుఁ గుష్ఠముల్ గడకుఁ ద్రోలు

గీ. నార్ద్రకము గుంటగలగర యగసిరసముఁ
బోయుచును సప్తవారముల్ పొసఁగ నూఱి
భావనల్ సేయ శుద్ధి యౌ భస్మ మగును
రసములకు నెల్ల నగ్రేసరంబు నగుచు. 35

తా. శ్యామాంగి, కణచీరిక ఖండ, యని మణిశిల మూఁడువిధములు కోసిన లోపల శ్యామవర్ణముఁ గలది శ్యామాంగి. మిక్కిలియెఱ్ఱగ నుండునది ఖండ. రాగివలె తళతళలాడునది కణచీరిక. ఈమణిశిలను శుద్ధిఁజేసి యనుదినము సేవించినయెడల కుష్ఠము నశించును. గుంటగలగర, అల్లము అగసియాకు వీనిరసములను బోసి యేడుదినములు నూఱి భావనఁజేసినయెడ శుద్ధియగును. రసములలో నుత్తమ మై యుండును.

అంజనములు.

సీ. మునినాథ యంజనములు నైదువిధము లై
తగ నుండు నామభేదములచేత
సౌవీరమును రసాంజనమును స్రోతోంజ
నంబును బుష్పాంజనంబు మఱియు
నీలాంజనం బన నెగడు నుత్తరమునఁ
బుట్టపోలిక నుండు భూమి పెరిగి
ఖండింప గైరికకాంతి సౌవీరంబు
నతిపీత మైనరసాంజనంబు

గీ. నల్ల నై యున్న నీలాంజనం బటండ్రు
నల్పుఁ దెల్పుల స్రోతోంజనం బటండ్రు

అన్నివిధముల నున్నఁ బుష్పాఖ్య యంజనంబు
పసపునను భృంగరసమునఁ బొసఁగు శుద్ధి. ౩౬

తా. సౌవీరాంజనము, రసాంజనము, స్రోతోంజనము, పుష్పాంజనము, నీలాంజనము, నని యంజనము లైదువిధములు. ఈ సౌవీర దేశములోఁ బుట్టువలె నుండు తావుల నివి దొరకును. దీనిని నలుగఁ గొట్టిన కాటుకరంగు గలిగినయెడ సౌవీర మనియు, పచ్చగ నున్న రసాంజన మనియు, నల్లని దై యున్న నీలాంజన మనియు, నలుపుఁ దెలుపు గలిగిన స్రోతోంజన మనియు. నన్నిరంగులు నున్నఁ బుష్పాంజన మనియుఁ బిలుతురు. ఈయంజనములను పసపుతో నూటి గుంటగలగరరసమున స్వేదనము చేసిన శుద్ధి యగును.

తే. అంజనంబులు సేవింప ననుదినంబు
వ్రణములను వాతపైత్యముల్ వక్త్రరుజల
హిక్కలను శ్వాసకాసల నుక్కణంచు
గాంతి నిచ్చుచు గరముల్ గఱఁగిపోవు.

తా. శుద్ధిఁ జేసినయంజనము ననుదినము సేవించునెడ వ్రణములు, వాతపైత్యములు వక్త్రరుజలు ఎక్కిళ్ళు శ్వాసలు, కాసలు, నణఁగి కాంతిగలుగును. విషదోషములు పోవును.

కంకుష్ఠము.

ఆ. గజమువలనఁ బుట్టుఁ గంకుష్ఠకం బనఁ
దెలుపుఁ బచ్చఁదనము గలిగి యుండుఁ
గార మొగరు చేఁదుఁ గలిగి రేచన మౌను
మూలప్లీహగుల్మశూల లణఁచు. ౩౭

తా. ఏనుఁగుపిల్లలమలమే కంకుష్ఠ మనఁబడును. ఇది తెల్లగఁ బచ్చగ నుండును. కారము, ఒగరు, చేఁదు, గలిగి యుండును. మూలవ్యాధి, ప్లీహవ్యాధి, గుల్మవ్యాధి, శూలలు, నశించును. ఈకంకుష్ఠము మూఁడుమాఱులు సొంఠికషాయమున భావనఁ జేసిన శుద్ధి యగును.

సాధారణరసములు.

తే. గౌరిపాషాణకంపిల్లకములు వహ్ని
జారనవసారశైలసింధూరములును



దరదము కపర్దికయును బోదారుశృంగి
యనురసంబులు సాధారణాఖ్యము లగు. ౩౮

తా. గౌరిపాషాణము, కంపిల్లకము, అగ్నిజారము, నవసారము, గిరిసింధూరము, దరదము, కపర్దిక, బోదారుశృంగి, యనునెనిమిదియు సాధారణరసములు. (ఈ రసములు, మాదీఫలరసమున, అల్లపురసమున మూఁడుదినములు భావనఁజేయునెడ శుద్ధి యగును.

పాషాణము.

సీ. మునినాథ పాషాణములు రెండు మల్లిపా
షాణంబు గౌరిపాషాణ మనఁగ
తెల్లనై యుండును మల్లిపాషాణంబు
గౌరిపాషాణంబుకాంతి పసుపు
పాషాణములు శుద్ధిఁ బడి యమృతం బౌను
నవి శుద్ధి గాకున్న హానిఁ జేయు
మల్లిపాషాణంబు మెల్లనఁ దేనెతో
నొకజామువండిన నొనరు శుద్ధి
గీ. గౌరిపాషాణశుద్ధి జంబీరరసము
పోసి మర్దించి గుడ్డను బొసఁగఁ గట్టి
నేర్పుతోడుత సున్నపునీళ్ళ వండ
రసమునకు సత్వ మెసఁగు జ్వరం బణంచు. ౪౦

తా. మల్లిపాషాణము, గౌరిపాషాణము, నని పాషాణములు రెండు విధములు. తెల్లగ నుండునది యుల్లిపాషాణము పచ్చగ నుండునది గౌరీపాషాణము. ఇది శుద్ధియైన నమృత మగుఁ గాకున్న విష మగు. మల్లిపాషాణము తేనెలో నుంచి వండిన శుద్ధి యగును. గౌరిపాషాణము నిమ్మపండ్లరసమున నూఱి గుడ్డను గట్టి సున్నపునీటిని కుండలోఁ బోసి డోలాయంత్రమున వండినయెడల శుద్ధి యగును. జ్వరముల నణఁచును.

సీ. అమరసౌరాష్ట్రదేశమునందుఁ గని ద్రవ్వఁ
గంపిల్లకము పుట్టుఁ గాంతితోడఁ

బాలుపొందు నిటుకలపొడిరీతి నెట్టనై
కనుపట్టు రుచి చాలఁ గలిగి యుండు
భావనజంబీరఫలరసంబునఁ జేయఁ
బరిశుద్ధమై నేత్రపటల మణఁచు
వాయుహిక్కాధ్మానవ్రణములఁ బోకార్చుఁ
బైత్యరోగంబులఁ బారఁదోలు
గీ. గడుపునొప్పుల హరియించుఁ గఫ మణంచు
మూలరోగంబులను ద్రుంచు ముదిమి మాన్చు
నుదరముల గుల్మశూలలమద మడంచుఁ
గఠినజూర్తుల విడిపించుఁ గాంతి నించు. ౪౧

తా. సౌరాష్ట్రదేశఁపుగనులలోఁ గంపిల్లకము దొరకును. ఇది యిటుకపొడివలె మిక్కిలికాంతిఁ గలిగి యుండును. మిక్కిలిరుచిగ నుండును. ఇది నిమ్మపండ్లరసములో భావనఁజేసిన శుద్ధి యగును. పటల మను నేత్రరోగమును, వాతరోగములను, ఎక్కిళ్ళను, కడుపుబ్బలను, వ్రణములను పిత్తరోగములను, మాన్చును. కడుపునొప్పులు కఫములు మూలవ్యాధులు అకాలముసలితనముఁ బోఁగొట్టును. మహోదరములు, గుల్మములు, శూలలు, అసాధ్యజ్వరములు, నణఁచును. (మజ్జియు కరకకాయ కషాయమున డోలాయంత్రమున నంకుటవలన శుద్ధి యగు నని కొందఱిమతము) దేహమునకుఁ గాంతి నిచ్చును.

నవాసారము.

సీ. విను నవాసారంబు జనియించురీతినీ
కెఱిఁగింతు మునిచంద్ర సరసమైన
ఒరగోఁగు కలిగొట్టు నొప్పుగా భస్మమ్ము
గావించి నీళ్ళను గలిపివండి
క్షారముల్ సేసి యాక్షారంబు పులుపుచే
నేడేడుమాఱులుగూడ వండఁ
బాలుపొందు నవలోహమునకు సూతమునకు
ద్రావణంబును జారణంబొనర్చు



గీ. పంచగుల్మంబు లణఁచు శోఫల నదల్చు
నాస్యశోషల గెల్చు ప్లీహాలఁ దెరల్చు
నవ్యవిధులకుఁ జాల విన్నాణ మొసఁగు
సారమై యుండు విను నవాసార మిలను. ౪౨

తా. ఊరగోఁగు, కలిగొట్టు, వీనిపుల్లలను గాల్చి భస్మముచేసి యాభస్మమునకు నాల్గురెట్లునీరు పోసి నూఱి యొక్కరాత్రి యూరనిచ్చి మఱునాఁడు తేరిననీటిని పోసి నీ రంతయు నిగురువఱకు వండవలయును. అట్లువండునెడ నడుగున క్షార మంటికొనును. ఆక్షారమును దీసి పైవిధమున నేడుమాఱులు వండినయెడల శుద్ధ మగుక్షారము నవసార మనఁబడును. ఈనవాసారము బంగారు వెండి రాగి కాంతలోహము సీసము తగరము కంచు యిత్తడి ధాతులోహము మున్నగునవలోహములకు పాదరసమునకు ద్రావణసంస్కారముగాని జారణసంస్కారముఁ గాని చేయునపుడు మిక్కిలియు పయుక్త మగును. ఇది పంచవిధము లగుగుల్మములు ముఖశోషము నంజు ప్లీహము మున్నగువానిని నశింపఁజేయును.

అగ్నిజారము.

చ. యతివర యగ్నినక్రపుగ్రహంబులమావి మహాబ్ధిచే బహి
ర్గత మయి యొడచేఁ గరడుగట్టినఁ బావకజార మండ్రు సం
తతమును సేవఁ జేసినను దారుణవాతకఫాదిదోషముల్
గతముగఁ జేయు జారణముఁ గాంతియు సూతము కిచ్చు నేర్పు
నన్. ౪౩

తా. ఓయతిశ్రేష్ఠుఁడా; సముద్రసంచారముఁ జేయునగ్నినక్రమను మొసలిమావి కెరటములతాఁకుడున నొడ్డు చేరి యెండి కరడుగట్టియుండును. దీనిని అగ్నిజార మందురు. ఇది తత్వమునుబట్టి మోతాదు నియమించి సేవించునెడ పిత్తము కఫము మున్నగుదోషములు నశించును. పాదరసమునకు జారణరంజనాదిసంస్కారముల కుపయుక్తమగును.

గిరిసిందూరము.

క. తతగిరిసిందూరము ప
ర్వతశిలలను బట్టి రక్తవర్ణం బగుచున్

హిత మగుఁ ద్రిదోషముల కు
న్నతి దీపనపాచనంబు లలరు మునీంద్రా. ౭౭

తా. కొండలయందలిరాళ్ళనడుమనుండి జారునీటియూట యొండి యెఱ్ఱగ నుండును. ఇది గిరిసిందూర మనఁబడును. ఇది త్రిదోషములను బోఁకార్చును. జీర్ణశక్తియు నగ్నిదీప్తియు నొసంగును.

ఇంగిలీకము.

సీ. దరదంబు విను ద్వివిధంబు నై శుకతుండ
హంసపాదాఖ్యల నలరు భువిని
ఘనజపాకుసుమసంకాశ మై బరువు నై
హంసపాదం బుండు నంతకంటెఁ
బ్రకటమై యుండును శుకతుండచర్మార
మనుసంజ్ఞ నతిరక్త మగుచు నెపుడు
భావన ల్మాఱె నిమ్మపండ్లరసంబున
నల్లఁపురసమున నమరుశుద్ధి
గీ. సర్వదోషజ్వరంబుల సంహరించు
దీపనం బిచ్చు జఠరాగ్నిదృఢము జేయు
నధికవీర్యాభివృద్ధి యొనర్చు నమృత మగును
గరళములు దున్మించు నింగిలీకంబు భువిని. ౭౮

తా. దరదము శుకతుండ మనియు హంసపాద మనియు నిరుఁదెఱఁగుల వ్యవహరింపఁబడును. మఱియుఁగొందఱిమతమున నింగిలీకము చర్మారము శుకతుండము హంసపాదము నని త్రివిధం బనియు, చర్మారము, తెలుపు, శుకతుండము, పసుపు, హంసపాద మెఱుపు నని మూఁడువిధములవర్ణములుఁ గలిగియుండు ననియు వాడుక కలదు. రసేంద్రరసరత్నకారులు, స్వభావమిశ్రాదులు త్రివిధం బనియె నొడివియున్నారు. దాసనిపువ్వువలె నెఱ్ఱ నై బరువు గలిగి యుండునది హంసపాదము. చర్మార మను పేరఁబరగుచు హంసపాదముకంటె గుణముఁ గలదై మిక్కిలియెఱ్ఱగ నుండునది శుకతుండము వాఁబడు నిమ్మపండ్లరసమునఁ గాని అల్లఁపురసమునఁ గాని యేడుసారులు భావనఁజేసిన శుద్ధి యగును. సర్వదోషజ్వరములు నిదిసేవించునెడ నశించును. జఠరాగ్నికి దీపనశక్తినిచ్చును. మిక్కిలి వీర్యవృద్ధిఁ గలిగించును. విషదోషములను హరించును.



వరాటము.

సీ. భువినిసాగరమందుఁ బుట్టువరాటంబు
పచ్చ నై తెల్ల నై బరువుగలుగుఁ
బదియేనుచిన్నముల్ పరికింప శ్రేష్ఠంబు
మూఁడెత్తు నుండిన మధ్యమంబు
నేడుచిన్నము లడ్డిగెత్తు కనిష్టంబు
నుత్తరోత్తరగుణం బుల్లసిల్లుఁ
గాంజికంబున శుద్ధి గాంచు వరాటంబు
పరిణామశూలలఁ బరిహరించు
గీ. గ్రహణికఫవాతనేత్రరోగముల నణఁచు
నధికవీర్యాభివృద్ధి యై యాఁక లిచ్చు
క్షయలఁ బోఁకార్చుఁ గాకయు సంభవించు
మహితగుణసాంద్ర యాత్రేయ మానిచంద్ర॥

తా. గవ్వ సముద్రమునఁ బుట్టును. ఇది తెల్లగఁ బచ్చగ నుండును. బరువుఁగలది శ్రేష్ఠము. పదియైదుచిన్నములు గలది శ్రేష్ఠము. మూఁడయెత్తు గలదిమధ్యమము ఏడుచిన్నములవరయెత్తు గలగి యధమము. కాంజికమునందు దీనినిశుద్ధిఁజేయవలయును. ఈగవ్వభస్మము పరిణామశూలలు గ్రహణి కఫము వాతరోగము నేత్రరోగమునశింపఁజేసి మిక్కిలివీర్యవృద్ధిని గలుగఁ జేయును. ఆఁకలి పుట్టించును. క్షయరోగమునుమాపును. శరీరమునకుఁ దగినవేఁడి నిచ్చును.

బోదారుసింగు.

సీ. జలధితీరమున ఘూర్జరదేశముఁ బర్వ
తంబునఁ బుట్టు బోదారుశృంగి
పచ్చ నై యొక్కింతబరువు నై దళయుక్త
మై మెఱుఁగును గాంతి నలరుచుండు ౭౯
రసబంధనముఁ గేశరంజనమును జేయు
కఫవాతపైత్య హృద్గదములణఁచు

సర్వప్రాణంబులగర్వంబు మాయించు
గుష్ఠరోగంబుల కోపమునుపు

గీ. మూఁడుదినము లార్ద్రకరసమునను మాతు
లుంగరసమున బోదారుశృంగి మొదలు
గలుగు సాధారణాఖ్యలఁ గలరసములు
శుద్ధిఁబొందును గాయశంశుద్ధిఁ జేయు. ౪౮

తా. ఘూర్జరదేశమున సముద్రతీరమునఁ బర్వతంబున బోదారుశృంగిజనించును. దీనిని మురదారసింగని యు వాడుదురు. ఇంచుకబరువుఁ గలిగి పచ్చకర్పూరమువలె నీబోదారుశృంగి యుండును. తళతళలాడుచు నుండును. ఇది రసబంధనముగావించును. వెంట్రుకలకు వన్నె నిచ్చును. సకలవ్రణములను కుష్ఠరోగమును కఫవాతపిత్తములను నణగించును.

వ. ఇంక నఫేనం బాదిగాఁ గలుగుద్రవ్యంబుల శుద్ధిగుణంబు లేర్పఱించెద వినుము. ౪౯

నల్లమందు.

సీ. పశ్చిమంబునఁ బోస్తుఫలములఁ బుట్టును
నది యఫేనము రెండువిధము లగును
శ్వేతపిండం బతిశ్వేతపిండం బన
శ్వేతపిండం బతిశ్రేష్ఠ మగును
బలురక్కసాకులోపల నఫేనం బుంచి
యంత్రంబునను బాల నట్టెవండి
కడకుఁ దీసియు నీటఁ గడగిన శుద్ధి యౌ
యోగంబులందుఁ బ్రయోగ మొనరు

గీ. శ్వాస మర్ద్దామక్రిమిగుల్మకాస లణఁచు
దీపనము పాచనము సేయుఁ దాప మణఁచు
క్షయములను దుంచు గ్రహణులఁ జక్కఁజేయు
నిలుపు బలుపును బుట్టించు నిద్రమాన్పు. ౫౦



తా. నల్లమందు జారణము మారణము ధారణము సారణము ననునాల్గుభేదములఁ గలిగి యుండు నని వైద్యగ్రంథము లన్నింటను దెలుపఁబడి యున్నది. మఱియు జారణము తెలుపు మారణము నలుపు ధారణము పసపు సారణము చిత్రవర్ణములుఁ గలిగి యుండు ననియుఁ దెలుపఁబడి యున్నది ఇది యఫీని యనియు నఫేన మనియుఁ బిలువంబడుచుండును. పశ్చిమదేశమునందు పోస్తుఫలములనుండి తయారు చేయఁబడును. ఇది శ్వేతపిండమనియు అతిశ్వేతపిండ మనియు నిరుదెఱఁగులు. అందు శ్వేతపిండము శ్రేష్ఠము. ఇది బలురక్కసియాకులోఁ బొదిగి పాలఁబోసి డోలాయంత్రమున స్వేదనసంస్కారముఁ గావించి నీటఁ గడిగినశుద్ధియగును. శరీరమునొప్పులు శ్వాసరోగము క్రిమిరోగము ఆమవ్యాధి గుల్మరోగము కాసము తాపము క్షయ గ్రహణి అతినిద్రమున్నగువ్యాధులమాన్పును, దీపనము పాచనము నిచ్చును.

వసనాభి.

సీ. విషములు ద్వివిధ మై విలసిల్లు నిర్విష
వసనాభ లనఁగను వసుధలోన
వసనాభి నాలుగువర్ణంబులను నొప్పు
ధరణిశ్వేతాదిభేదములచేత
ఖర్జూరఫలముపోంకము నున్న వసనాభి
రసయోగములయందుఁ బొసఁగుచుండు
మునుపుగాఁ ద్రిఫలగోమూత్రభావనఁ జేసి
యెండించి శుద్ధ మై యుండునాభి

గీ. వైద్యు లనుపానగరిమతో వత్సనాభి
వైద్య మొనరింప సేవింప బ్రాణికోటి
వాతకఫకుష్ఠజ్వరయక్ష్మఘాత లణఁచు
పాటిసేయంగ వసనాభిసాటి గలదె. ౫౧

తా. నిర్విష మనియు వసనాభి యనియు విషము రెండువిధములు. వసనాభి ఎఱుపు తెలుపు పసపు నలుపుఁ గలిగి నాలుగువిధములై యుండును. ఖర్జూరఫలమువలె నుండునది రసయోగములం దుపయోగింపనగును త్రిఫలకషాయమునందుఁ గానిగోమూత్రమునందుఁ గాని మూఁడుదినములు భావనఁజేసి యెండించిన శుద్ధి యగును. అనుపానభేదములచే వైద్యులు మోతాదు నెఱిఁగి ప్రయోగించిన వాతము కఫము కుష్ఠము జ్వరము క్షయరోగముఁ బోగొట్టును.

## వెలిగారము.

క. వెలిగారము గోక్షీరం
బుల టెంకానీళ్ల నిమ్మపులుసున శుచియై
యలరుచు వాంతిభ్రాంతులు
గలరుజముల నితరరోగగణములఁ గెలుచున్. ౧౨

తా. ఆవుపాలయందుఁ గాని కొబ్బరినీళ్ళయందుఁ గాని నిమ్మపండ్లరసమునందు గాని సంప్రదాయసిద్ధముగ భావనఁజేసినయెడల నీవెలిగారము శుద్ధియై వాంతి భ్రాంగలరోగము మున్నగువానిని నశింపఁజేయును.

## విషముష్టివిత్తులు.

క. ఎంచ విషతిందుకంబును
గాంచికమున శుద్ధిఁ బొందు ఘనరోగములన్
దుంచును శుభ మొసఁగును భా
వించఁగ విషతిందుకంబు వెలయఁగ నిలలో. ౧౩

తా. కాంజకమున మూఁడుదినములు సంప్రదాయానుసరణిగ నావిరిలో విషముష్టిగింజలు నుడుకబెట్టిన శుద్ధియై పక్షవాతాదివ్యాధుల నశింపఁ జేయును.

## నేపాళము.

క. విను నేపాళము గోమయ
మును బాలను వండ శుద్ధిఁ బొందును నతిరే
చన మై గుల్మోదరముల
ఘనశూలల జ్వరవికారగణ మణఁచు మునీ. ౧౪

తా. డోలాయంత్రమున నావుపాలచేఁ గాని ఆవుపేడచేఁ గాని వండిన నేపాళము శుద్ధియై విరేచనముఁజేయును. మహోదరములు గుల్మములు జ్వరవికారములు శూలలు నశింపఁజేయును. మోతాదు తెలిసిగి వైద్యులు ప్రయోగింప నగును.



మా. అతులితమణిహారా యాశ్రితాపన్నివారా
జితసురరిపువీరా శ్రీమనస్సద్విహారా!
వితరణగుణపూరా వేదశైల ప్రచారా
శ్రితజనభయదూరా శ్రీనృసింహావతారా. ౧౧

ఇది శ్రీమద్దివ్యవిద్యావినోద శివస్సగోత్రనుమోద వేదాన్తా
చార్యపుత్ర లక్ష్మీనృసింహప్రసాదలబ్ధకవితాచాతుర్య
ముడుంబ వేంకటాచార్యప్రణీతంబైన రసప్రదీపిక
యనుప్రబంధంబునందు మహారసోపరస
సాధారణరసంబులు గలయది
ద్వితీయాశ్వాసము
సంపూర్ణము.

# రసప్రదీపిక.

## తృతీయాశ్వాసము.

కం. శ్రీరమణీహృదయేశ్వర
భూరికృపాపాంగయధిక పుణ్యతరంగా
నారదసన్నుతదానవ
వీరాగ్రేసరవినాశ వేదాద్రీశా

వ. అవధరింపు మి ట్లశ్వినులు ధన్వంతరికిఁ జెప్పినతెఱంగున నగస్త్యుం డాత్రేయున కి ట్లనియె. ౨

క. ధరఁ గలపాషాణంబుల
మరియాదలఁ జెప్పి తింక మణినామము లిం
దిర వొందెడిరత్నంబుల
గురుతుగఁ జెప్పెనను తెలిసికొనుము మునీంద్రా. 3

తా. ఇంతదనుక పాషాణంబులఁగూర్చి చెప్పితి ఇంక నీవైద్య శాస్త్రముల కుపకరించుమణులఁ గూర్చి చెప్పెద వినుము.

### నవరత్నములు.

గీ. వజ్రవైఢూర్య నీలప్రవాళ ములును
మరకతముఁ బద్మరాగంబు మౌక్తికంబు
రహినిగోమేధికముఁ బుష్యరాగమనఁగ
దనరుఁ నవరత్నములుగాఁగ మునివరేణ్య ౪

భావము సులభము.

సీ. పద్మరాగము లోకబాంధవునకుఁ బ్రీతి
మఱిచంద్రునకుఁ బ్రీతి మౌక్తికంబు
అంగారకునకిష్ట మగునలపవడంబు
మరకతమిలబుధమానితంబు



పుష్యరాగంపుసొంపు బృహస్పతికి నొప్పు
పటుతరవజ్రంబు భార్గవునకు
శనిని నీలము ప్రీతి సేయు వైఢూర్యంబు
రాహుగ్రహమునకు రంజనంబు

గీ. ఖ్యాతిగోమేధికం బల కేతువునకుఁ
గాన గ్రహపీడలకు శాంతిగాఁ దలంచి
రత్నభూషణముల ననురక్తిఁ దాల్పఁ
గాంతి చెన్నొందుఁ బీడలు శాంతిఁ బొందు. ౫

తా. నవరత్నములు నవగ్రహములకుఁ బ్రీతికరములు. అందు కెంపు సూర్యునకు ముత్తెము చంద్రునకు, పగడ మంగారకునకు, పచ్చ బుధునకు, పుష్యరాగము బృహస్పతికి, వజ్రము శుక్రునకు, నీలము శనికి, వైఢూర్యము రాహువునకు, గోమేధికము కేతువునకుఁ బ్రీతికరము లైయుండు. మఱియు గ్రహశాంతికి నవరత్నములు ధరించు నాచారము హిందువులలోఁ బ్రాచీనకాలమునుండియుఁ గలదు.

వ. అందు మాణిక్యాదిరత్నభేదంబులు వర్ణగుణంబులు నెఱింగించెద. వినుము. ౬

### కెంపు.

సీ. పద్మరాగఖ్యాతిఁ బరఁగు మాణిక్యంబు
నతితేజవంత మై యతిశయిల్లు
పద్మపత్రాభ మై బఱువును మెఱుపును
స్ఫుటమును వట్రువ స్థూల మైన
పద్మరాగం బది పరిశుద్ధ మని యెంద్రు
చులక నై చపల మై మలిన మైన
రంధ్రంబు వక్రంబు రాక్ష్యంబుఁ గలిగినఁ
గాంస్య మై యున్నను గాని దండ్రు

గీ. భూతభేతాళతాపముల్ వాతపైత్య
శ్లేష్మములఁ ద్రుంచుఁ బీడల్ శాంతిపఱుచు

భయములను బాపి జనులకు బలము సేయు
మహితగుణసాంద్ర! యాత్రేయమానిచంద్ర. ౭

తా. పద్మరాగము మాణిక్య మని పిలువఁబడును. తామరరేకువలె నుండిబరువు మెఱుపు కాంతి వట్రువఁగలిగి యుండును. ఇట్టిది పరిశుద్ధ మైన దని చెప్పుదురు. చులుక నై చవల మై మలిన మై రంధ్రములు గలిగి వంకరగ నుండి కరకుఁగలదియుఁ గంచువలె నుండునదియుఁ బనికిరా దని చెప్పుదురు. ఈమాణిక్యము శోధనమారణము ల నొందించి సేవించునెడ వాతపిత్తశ్లేష్మములు హరించి అగ్నిదీపనము నిచ్చును. దీనిని ధరించునెడ భూతబేతాళాది భయములనుండి చిత్తమును వేఱుచేసి శరీరమునకు బలము నిచ్చును. శోధనమారణవిధు లిందుఁ జెప్పకున్నను వైద్యులసౌకర్యమునకు సాంప్రదాయకము లైనవిధుల నెఱింగించుచున్నాము.

శోధనము:—గుజ్జుముమాత్రమున రాత్రి నానఁబెట్టి పగలంతయు బీరెండ నెండించుచు మూఁడుదినములు భావనఁజేసి వేఁడినీటఁ గడిగిన శుద్ధి యగు ననియు (మారణము:—) నట్టిదానిని జిల్లేడపాలతో నతిమూఁడుదినములు భావనఁజేసి మూఁకుడున నుంచి పైనమఱియొకమూఁకు డుంచి రెంటికి మన్నుపూసి యెండించి మూఁడు పుటములు పెట్టిన భస్మ మగు ననియుఁ బ్రాచీనవైద్యుల మతము.

మంచిముత్తెము.

గీ. ఆణిపాణియు గల్గి శ్వేతాభ మగుచు
వట్ర వై చుల్క నై తోయవర్ణ మగుచు
స్వచ్ఛమై నిర్మలంబు నై చక్క నైన
మౌక్తికమ్ము శుభం బంద్ర మానిచంద్ర. ౮

తా. తెల్ల నై గుండ్ర నై తేలిక యై నీరుగలిగి నిర్మలమైన నీటికాంతిఁ గలిగి యుండుముత్తెము శుభము నిచ్చును.

గీ. ఉప్పువలె నున్నఁ బైపొరఁ గప్పి యున్న
గొగ్గి యై యున్న వికట మై కూడి యున్న
నలుపు నెఱుపును రూక్షతఁ గలిగి యున్న
గుంట లుండినముత్యంబు కూడ దండ్ర. ౯

తా. పైపొరఁ గప్పి గొగ్గిఁ గలిగి గుంటలుఁ గల దై కఱకువాఱి నలుపు నెఱుపు రంగులు నుండి యుప్పువలె వెలవెలఁబోవు ముత్యముపయోగించుట కనర్హము.



గీ. మౌక్తికముసేవఁ జేసినమానవులకు
నాయురారోగ్యములును వీర్యాభివృద్ధి
అరయనన్నిఁట రక్తపైత్యక్షయాది
దోషములుబోయి పుష్టియుఁ దుష్టి గల్గు. ౧౦

తా. మౌక్తికభస్మము సేవించునెడ రక్తపైత్యక్షయాదిరోగములు పోయి యాయురారోగ్యవీర్యాభివృద్ధులు కలుగును. బలము నుత్సాహము గలుగును.

పవడము.

సీ. లలిఁ బక్వబింబఫలచ్ఛాయ విలసిల్లు
వట్ర నై స్నిగ్ధ మై వ్రణము వంకఁ
గోటరంబులు లేక గొప్ప దౌ కుసురు సా
పగడంబు నతిశుభప్రద మండ్రు
తొఱ్ఱలు వ్రణములు ధూసరత్వము నుఁ బాం
డురతామ్రవర్ణముల్ పొరగుణంబుఁ
గలిగినపవడంబు కానిదండ్రు మునీంద్ర
సహదేవిచే శుద్ధి సరస మందు

గీ. క్షయములను రక్తపైత్యకాసముల ముదిమి
నక్షిరోగంబులను గరళాదికములఁ
బరిహరముఁ జేసి దీపనపాచనములఁ
గలుగఁజేయును పగడంబు కాంతి నిచ్చు. ౧౧

తా. పండబారినదొండపండువలెనుండిగుండ్రనైనునుపుఁగలిగివంకరలుతొఱ్ఱలులేక పెద్దదిగ నుండుపగడము మిక్కిలిమంచిది. ధూమ్రవర్ణము గానిరాగివలె గాని యుండి తొఱ్ఱలు వంకరలు పొరలు గల పగడము పనికిరాదు. మంచిపగడమును సహదేవియాకురసమున శుద్ధిఁజేయవలెను. అట్టిపగడపుభస్మము సేవించునెడ రక్తపిత్తము లు క్షయరోగము కాసరోగము నేత్రరోగములు విషదోషములు నశించును. జీర్ణశక్తిని అగ్నిదీప్తిని నిచ్చును. ముదిమిని పోగొట్టి శరీరమునకుఁ గాంతి నిచ్చును.

## గరుడపచ్చ.

సీ. వసుధ దార్క్ష్యము హరిద్వర్ణమై యతికాంతి
వంతమై స్నిగ్ధమహావర్ణ్య మగుచుఁ
బరువును మెఱుఁగును భాసురంబై యున్న
గరుడపచ్చకు సులక్షణ మటంద్రు
నల్లనై చులకనై తెల్లనై చిపిటమై
కపిలమై రూక్షకర్కశము నైన
తార్క్ష్యంబు వలదంద్రు తగ నావుపాలచేఁ
బరిశుద్ధమై యొప్పు గరుడపచ్చ
గీ. పాండుచుర్ణామవిషసన్నిపాతములను
జ్వరములను ఛర్దులను గాసశ్వాసములను
నగ్నిమాంద్యంబులను ద్రుంచు నధికమైన
కాంతి నిచ్చును మేలిచ్చ గరుడపచ్చ. ౧౨

తా. ఆకుపచ్చరంగుఁ గలిగి కాంతిఁగలిగి బరువుఁగలిగి ప్రకాశమానమైన గరుడపచ్చ ప్రయోగార్హము. నలుపు తెలుపు కపిలము పెలుసుఁ గలపచ్చ మంచిది కాదు. ఆవుపాలతో భావనఁజేసిన శుద్ధి యగును. మఱియు వాకుడుకాయలరసమునను కొండపిండివేళ్ళరసమునను నూఱి భావనఁజేసి యెండఁబెట్టి మూఁకుడులో నుంచి పైన మఱియొక మూఁకుడు నైచి మన్నుపూసి పుటముఁబెట్టిన భస్మమగును. దానిని సేవించునెడ పాండువు శూలవ్యాధి సన్నిపాతములు సామాన్యవ్యాధులు వాంతులు శ్వాసలు కాసలు అగ్నిమాంద్యము విషదోషము నశించును.

## పుష్యరాగము.

సీ. పుష్యరాగము గోఁగుఁబువ్వురీతిగ నుండు
శుద్ధమై స్నిగ్ధమై స్థూల మగుచు
బరువును సమమునై మెఱుఁగొప్పి యున్నను
బరిశుద్ధ మని యంద్రు భవ్యచరిత
కపిలంబు మలినంబు కర్కశంబును బీత
పాండువర్ణంబైనఁ బరిహారంబు



ధాన్యామ్లమునఁ గుళుత్థక్వాథమునఁ బుష్య
రాగంబు శుద్ధిమై రహి వహించు
గీ. దీపనము పాచనముఁ గల్గి తీవ్రమైన
దాహమును ఛర్దిగుణమును వాతమును కుష్ఠ
గరళముల మాన్చి నిక్కిలి కాంతి యొసఁగి
కార్య మీడేర్చు పుష్యరాగంబు భువిని. ౧౩

తా. గోఁగుపువ్వువన్నెగలిగి శుద్ధమైనను పైస్థూలమై బరువుగలిగి సమముగ నుండు పుష్యరాగము మంచిది. గోరోచనవర్ణంబుఁ గలదై తెలుపు పసపు గలదై కాంతివిహీనమైనది మంచిది కాదు. ధాన్యామ్లమునందుఁ గాని ఉలవకట్టునందు గాని యొక్కజాము స్వేదనముఁజేయ శుద్ధమగును. అది భస్మముఁజేసి (కొండపిండి వేళ్ళరసముతో భావనఁజేసి భస్మముఁజేయవలయు) సేవించిన తీవ్రమగుదాహము ఛర్ది వాతము కుష్ఠము విషదోషములు నశించును. శరీరము దీపనపాచనములు గల్గి నిక్కిలి కాంతిఁ గలిగి యుండును.)

## వజ్రము.

క. విను వజ్రము చిపిటంబై
కనఁబడు బుంస్త్రీనపుంసకంబు లనంగా
నొనరుచును బూర్వపూర్వము
గుణముల విలసిల్లుచుండుఁ గూర్మి మునీంద్రా. ౧౪

తా. వజ్రము పుంస్త్రీనపుంసకలింగభేదములఁ గలిగి యుండును. ఇందు మొదటిదానికన్న రెండవది దానికన్న మూఁడవది గుణహీనమై యుండును. (ఈవజ్రభేదములు ప్రాచీనగ్రంథములలో జాతిభేదములు లింగభేదములఁ గలిగి యుండు నని వ్రాయఁబడి యున్నది. భావప్రకాశిక రసేంద్రచింతామణి మున్నగుగ్రంథములు చూచునది.)

కం. ఎనిమిదియంచులు పదా
రెనిమిదికోణంబు లాఱు నేర్పడ సురరాట్
ధనుకాంతి వారితరమై
యనువొందినఁ బురుషవజ్ర మంద్రు మునీంద్రా. ౧౫

తా. ఎనిమి దంచులు నెనిమిది భాగములు నాలు కోణములు నుండి యింద్ర ధనస్సువలెఁ బ్రకాశించుచు నీరుదేలుచుండె పురుషవజ్రము నాఁబడును.

సీ. వర్తులంబుఁ జిపిటవర్ణంబు గలిగిన
స్త్రీవజ్ర మని యండ్రు ధీవరేణ్య
కంఠకోణాగ్రంబు ఘనవర్తులం బైన
నది నపుంసక మని యండ్రు బుధులు
బహుగుణంబులతోఁడ రహి నించు మిక్కిలి
పురుషాఖ్యవజ్రంబు పుణ్యచరిత
వర్ణభేదంబుచే వజ్రంబు నాలుఁగు
జాతులఁ బ్రకట మా ఖ్యాతి మెఱసి

గీ. జరయు మరణంబు దురితంబుఁ బరిహరించు
నధికవీర్యాభివృద్ధి యొనరించు లిచ్చు
మానవుల కెల్ల నమృతోపమాన మగుచు
సర్వరుజములఁ బాపు వజ్రంబు భువిని. ౧౬

తా. గుండ్రనై చిపిటవర్ణంబు గలది స్త్రీవజ్ర మనియు. కోణాగ్రంబులు లేక గుండ్రనై యుండునది నపుంసకవజ్ర మనియు, అనేకగుణములు కలిగి కాంతియుత మైనది పురుషవజ్ర మనియు వర్ణభేదములు నాలుగు గలిగి నాలుగింట స్త్రీపుంనపుంసక భేదములఁ గలిగి వజ్రము వెలయును. ఇది భస్మముజేసి సేవించు నెడ సకలరుజలు నణఁగును మానవుల కిది యమృతము.

సీ. వాకుడువేరులో వజ్రంబు తగ నిల్పి
యది యంత్రమందుననమరఁగట్టి
తనరుకుళుత్థకోద్రవకషాయములచే
నేడేసిదినములు నెనసి వండ
ముయ్యేడుమాఱులు నెయ్యన వజ్రంబు
ఖరమూత్రమునఁ గ్రోచి కాచి మఱియుఁ
గలియ మత్కుణతాళకముల మూస నొనర్చి
యామూసలో వజ్ర మలరఁ బెట్టి



గీ. మునుపు జెప్పినగతి నశ్వమూత్రమునను
గాచి క్రోచిన స్వచ్ఛ మౌ కాంతిఁ గలిగి
పగులఁ గొట్టిన వజ్రంబు భస్మమగును
మహితగుణసాంద్ర యాత్రేయమానిచంద్ర. ౧౭

తా, నూతినవాకుడువేళ్ల ముద్దనడుమ వజ్ర ముంచి గుడ్డయం దుంచి యులవల కషాయముతోఁడను, అరికకషాయముతోఁడను చెరియొకయేడుదినములు విడివిడిగ డోలాయంత్రమున వండిన శుద్ధి యగును. అట్లు శుద్ధియైన వజ్రముని రువదియొక్కమాఱు గాడిదమూత్రమున నానిచ్చి కాచినపిమ్మట నల్లులను హరిదళము గలిపి మూసజేసి దానిలో వజ్రమును బెట్టికాల్చుచు వెనుకటిరీతిగ నశ్వమూత్రమున నిరువదియొక్కమాఱు ముంచిన గాంతిగలిగి యుండును. దానిని పగులగొట్టి నూతిన భస్మమగును.

## లోహములు.

సీ. విను లోహములు పంచవిధములు శుద్ధలో
హంబును భానులోహంబు పూతి
లోహాఖ్యమును మిశ్రలోహంబు నా ధాతు
లోహం బనఁగ బంచలోహములును
శుద్ధలోహము వెండి స్వర్ణంబు తామ్రంబు
సర్కలోహములుఁ గాంతాయసములు
బూతిలోహము సీసము తగరంబులుమఱి
తగు మిశ్రలోహ మిత్తడియుఁ గంచు

గీ. నైదు గూడిన ధాతులోహం బటండ్రు
లోకరంజన మగు నవలోహములకు
భేదములు శుద్ధులును గుణామోదములును
దెలియఁ జెప్పెద నాత్రేయ ధీవరేణ్య. ౧౮

తా. శుద్ధలోహములు, భానులోహములు పూతిలోహములు మిశ్రలోహములు ధాతులోహము నవిలోహములు నైదువిధములు, వెండి బంగారు రాగియు శుద్ధలో

హములు. అయస్కాంతము ఇనుమును భానులోహములు. సీసము తగరము పూతి లోహములు. ఇత్తడి కంచు మిశ్రలోహములు. ఈమైదింటిమిశ్రమము ధాతులోహము. ఈలోహభేదములు శుద్ధులు గుణములు మున్నగునవి తెలిపెద.

## స్వర్ణము.

గీ. సహజమును బ్రాకృతము వహ్నిసంభవంబు
ఖనిజమును సూతవేధజం బనఁగ నొప్పి
యైదువిధములఁగ నకంబు లమరు చుండుఁ
గలితషోడశవర్ణముల్ గలిగి భువిని. ౧౯

తా. సహజము ప్రాకృతము వహ్నిజము ఖనిజము సూతవేధజము ననిబంగారు పంచవిధముల భాగింపఁబడినది. ఈబంగారునకు పదియారువన్నెలు.

సీ. బ్రహ్మాండ మావల భవ మొందుఁ బ్రాకృతం
బతి దుర్లభంబు దేవతలకైన
వహ్నిచే జనియించు వహ్నిసంభూతంబు
సేవింపఁ గాయసంసిద్ధి యగును
పర్వతంబులయందుఁ బ్రభవించు ఖనిజంబు
సర్వరుజంబులఁగర్వ మణఁచు
మేరుకూటమున జన్మించును సహజంబు
వేధజంబును సూతవేధజంబు
గీ. సహజమును వేధజము ఖనిసంభవంబు
ఘనతరం బగునమృత మై జనుల కెపుడు
భుక్తిముక్తియు సౌఖ్యంబుఁ బొసఁగఁ జేసి
యఖిలరుజములఁ బాపి దీర్ఘాయు విడుఁగు. ౨౦

తా. బ్రహ్మాండమునకు పైపూత యై ప్రాకృత ముండు నని యా నది దేవతలకు సైతము చిక్క దనియు వహ్నివలన బుట్టినది వహ్నిజ మనియు నిట్టి వైద్యమునను దహరించిన వహ్నియు గ్రహింపవలెననియుఁ గోరుచున్నాము. ఈస్వర్ణములలో సహజము ఖనిజము వేధజము ననునవి శోధనమారణాదులవలన శుద్ధిజేసి సేవించునెడ సకలరోగములు నశించును.



సీ. కనకంబు ఘర్షణంబున మసృణాభ మై
కాఁచిన రక్తిమ గలిగి యున్న
నఱికినఁ గపిలవర్ణము గల్గి స్వచ్ఛ మై
పొర లేక స్నిగ్ధ మై బరువు గలిగి
యతిపీతవర్ణంబు నై మృదువైనను
గనకంబు పరిశుద్ధ మనిరి మునులు
కాఁచిన మలిన మై కాంతిహీనం బైన
వెరసియుఁ దెల్ల నై విరిసియున్నఁ
గీ. బగులువాఱిన నిత్తడిపగిది నున్నఁ
గాఁచినను నల్ల నై యున్నఁ గఠిన మైన
మలిన మై యున్న రూక్షతఁ గలిగి యున్న
గుంజగతి నున్నస్వర్ణంబు గూడ దండ్రు. ౨౧

తా. ఆకురాతరాచిన చిక్కనికాంతి గలదై కాల్చినవిమక రక్తిమఁ గలిగి నఱికినయెడ గపిలవర్ణము గలదై స్వచ్ఛమై పొరలు లేనిదై చిక్కఁదనముఁ గలిగి బరువు గలిగి మిక్కిలి పచ్చదనముగల మృదుకాంతితో నున్నబంగారు మిక్కిలిశ్రేష్ఠము. కాల్చిన మలినమై కాంతివిహీనమై పగులువాఱి యిత్తడివలె నుండు బంగారు చెడ్డదియగును మంచిబంగారు తక్క తక్కినది యౌషధముల కుపయుక్తము గాదు.

గీ. తైలమును దక్రమును బంచితంబుఁ గలియు
నులవకట్టును గూర్చి యొక్కొక్కదినుసు
కలియ నేడేడుమాఱులు కాఁచి త్రోయ
సొరిది హేమాదిలోహముల్ శుద్ధిఁ బొందు. ౨౨

తా. కాల్చి నువ్వులనూనె మజ్జిగ గోమూత్రము కడుగు ఉలవకట్టు ననువానిలో నొక్కొక్కదానియందుఁ శుద్ధిజేయఁదలచిన లోహమును గాల్చి యేడుసారులు ముంచిన శుద్ధియగును. అనగా పైనజెప్పినయైదింట నొక్కొక్కదానియం దేడేసి సారులువంతున ముప్పదియైదుసారులు గాల్చి ముప్పదియైదు సారులుముంచునెడ సువర్ణాదిలోహములు శుద్ధియగును.

స్వర్ణసిందూరము.

సీ. చొక్కంపుబంగారు మిక్కిలిపలుచగా
తేకులఁజేసి యాతేకులకును
సమముగా సూతభస్మము మాదిఫలరసం
బున నూఱి తేకులఁ బూసి యదియ
మూఁకుళ్లలో నుంచి మూఁడుపుటంబులు
వేసిన భస్మమై వెలయు చుండు
భస్మమునకుఁ జతుర్భాగంబు సూతభ
స్మమునిమ్మపులుసున నమరనూఱి
గీ. బిళ్లలొగిఁ జేసి చిన్నమూఁకుళ్లలోనఁ
బొందుగానుంచి ముప్పదిపుటము లిడిన
భస్మమా నది కుంకుమప్రభ దలిర్ప
మహితగుణసాంద్ర యాత్రేయమానిచంద్ర. ౨౩

తా. పదియాఱువన్నెబంగారు మిక్కిలిపలుచని తేకులు జేసి యా తేకులకు సమముగ సూతభస్మముఁ జేర్చి మాదిఫలరసమున నూఱి యా తేకులకుఁ బూసిమూకు ళ్ళనడుమనుంచి మూఁడుపుటములువేయ భస్మమగును. ఆభస్మమునకు నాలుగుభాగము లు పాదరసభస్మమును చేర్చి నిమ్మపండ్లరసమున నూఱి చిన్న చిన్నబిళ్ళలు చేసి చిన్న మూఁకుళ్ళసందున నుంచి పుటముపెట్టిన కుంకుమమువలె సిందూరించి భస్మమగును.

ఉ. మంచిసువర్ణభస్మముఁ గ్రమంబునఁ గొన్నను రాజయక్ష్మముల్
సంచితకర్మజంబులును సర్పరుజంబులు భూతవేధముల్
దుంచి యనేకరోగములు దౌర్బలముల్ ఘనకాంతి కారియై
యంచితబుద్ధివీర్యములు నాయు వొసంగును మానిచంద్రమా. ౨౪

తా. సువర్ణభస్మమును సేవించునెడ రాజయక్ష్మములు పూర్వకర్మసంచిత రోగములు విషదోషములు భూతబాధలు మున్నగురోగములు నశించును. కాంతి తేజ ము బుద్ధి వీర్యము నాయువు నొసంగును.

రజతము.

సీ. వినుము వెండి త్రివిధమై విలసిల్లు ఖనిసంభ
వము సహజంబు కృత్రిమ మనంగ



గణుతింప సహజంబు కైలాసగిరిఁ బుట్టు
ఖనిజంబు పర్వతఖని జనించు
విను కృత్రిమము రసవేధచే నాగవం
గములందుఁ బుట్టును కాంతితోడఁ
గాల్చినఁ దెల్లనై ఘనకాంతి గలిగిన
శుభ్రమై మెఱుఁగైన శుభ్రమటంద్రు
గీ. మలిన మైనను రూక్షమై బఱువు లేక
కుటిలమై నల్లనై యున్నఁ గూడ దండ్రు
సీసవెలిగారములతోడ వేసి కరఁగ
శుభ్రమగుచుండు రజతంబు శుద్ధిఁ బొందు. ౨౫

తా. సహజము ఖనిజము కృత్రిమము నని వెండి మూఁడువిధములు. అందుసహ జము కైలాసమున, ఖనిజము, పర్వతములయందలిగనులలోన కృత్రిమము రసవేధమున బుట్టును. కాల్చినఁ దెల్లనై కాంతి గలిగి శుభ్రమై మెఱుఁగులు వేఱునది శ్రేష్ఠము. బఱువు లేకరూక్షము మలినము నైనది కాల్చిన నల్లనై యుండునది యధమము. ఇది పనికిరాదు. సీసము, వెలిగారము కలిపి మూసలోనుంచి యూదినయెడల శుద్ధి యగును. శుద్ధిచేయనివెండి పనికిరాదు.

సీ. తారంబు సమము సూతము నిమ్మపులుసున
గలియ మర్దించి తేకులకుఁబూసి
పుటపాత్రలో నుంచి పొడిగంధకమును తే
కులపైనఁ గ్రింద సంధులను జల్లి
పయిపూఁత నిడి లెస్స ప్రొయిమీఁద నొకనాఁడు
వాలుకాయంత్రాన వండి తీసి
కాకమాచికముతోఁ గలనూఱి ముప్పది
రెండుపుటముల నరిష్టమడఁగు
గీ. తారభస్మంబు నభ్రకాంతములతోడ
సేవఁ జేసిన మృత్యువు జర యణంచు

క్షయములను శ్వాసకాసల సంహరించుఁ
బాండు వుదరస్థ పైత్యాదిభ్రమము లణంచు. ౨౬

తా. శుద్ధి సేయఁబడిన రేకులకు సమానముగ రసభస్మముఁజేర్చి నిమ్మపండ్లరసమున నూఱి వెండిరేకులకుఁ బూసి పుటపాత్రలో నన్నిదిశల గంధకపుఁబొడి యుండునట్లు రేకులు నడుమ నుంచి అవఁగా రేకుల కడుగున పైభాగమున పార్శ్వముల గంధకపుఁబొడి జేర్చి వాలుకాయంత్రమున నొకజాము వండితీసి దానిని గాకమాక్షికమును గలిపి మాదీఫలరసములను నూఱి ముప్పదిరెండుపుటములఁ బెట్టవలెను. ప్రతిపుటమునకుఁ గాకమాక్షికమును జేర్చి నూఱుచుండవలెను ఆట్లుచేసిన భస్మమునకు కాంతభస్మము, అభ్రకభస్మము దీనికి సమముగ జేర్చి సేవించిన ముదిమి మృత్యువు క్షయ శ్వాసకాసలు పాండవు జలోదరము పైత్యము నశించును.

## రాగి

సీ. విను రాగి ద్వివిధ మై విలసిల్లు నేపాళ
తామ్రం బనఁగ మ్లేచ్ఛతామ్ర మనఁగ
మ్లేచ్ఛతామ్రముకంటె మేలు నేపాళంబు
ఘనరక్తకాంతిని గలిగి యుండుఁ
గరగినఁ గొట్టినఁ గాఁచిన నఱికిన
మలినంబు గాక నిర్మలము నగుచు
విషముకంటెను మహావిషము తామ్రం బందు
రష్టవిధంబులై యమరు చుండు
గీ. భ్రమయు మూర్ఛయు దాహంబు భ్రాంతి వాంతి
జాడ్యముఁ దప్పి యలయుక చాలఁ జేయుఁ
గానఁ దామ్రము పరిశుద్ధి గాఁగ నొనర
సేవఁ జేసినఁ గాయసంసిద్ధిఁ జేయు. ౨౭

తా. నేపాళము మ్లేచ్ఛమనని తామ్రము ద్వివిధము అందు నేపాళమునఁ బుట్టినది నేపాళతామ్రము మ్లేచ్ఛదేశమునఁ బుట్టినది మ్లేచ్ఛతామ్రము నేపాళము రక్తవర్ణముఁ గలిగి కరగినను గాచినను సలుగఁగొట్టినను నఱికినను మలినము లేక నిర్మలమై



యుండును ఇది శ్రేష్ఠము అన్నివిషములకంటె తామ్రము మహావిషముఁగలది శుద్ధిచేయనియెడ చిత్తచాంచల్యము మూర్ఛ విదాహము వాంతి మాంద్యము మున్నగురోగములు పుట్టును.

సీ. మునుపుగా శుద్ధిఁ జేసినరాగి రేకులు
చించాామ్లమున నుడికించి తీసి
తామ్రంబు సమము గంధక భస్మగంధక
పాదంబు సూతంబు పాదుకొల్పి
నిమ్మపుల్సున నూఱి యిమ్ముగ రేకుల
పై నిండఁ బూసి గా డ్పాప్చి యవియుఁ
బుటపాత్రలో నుప్పు పోసి పైన నిటుక
పొడిఁ బోసి రేకులు పొసఁగ నుంచి
పైపొడిఁ బోసి యాపై నుప్పు తగ నుంచి
మఱి మూఁత నిడి చీలమన్ను నిచ్చి
సరసంబుగా నాల్గుజాములు వండినఁ
బస చెడి తామ్రంబు భస్మ మగును
గీ. గాకమాక్షికతోడను గలయ నూఱి
కొనుచు బిళ్లలుఁ జేసి మూఁకుళ్లలోనఁ
బుటము లిడినను ముప్పదిపుటములకును
రూఢి యై వారితరము నిరుత్థ మగును. ౨౮

తా. శుద్ధి జేసినరాగిరేకులు చింతపండురసమున నుడికించి వానికి సమముగ గంధకము, గంధకములో నాలవభాగము పాదరసభస్మము గలిపి నిమ్మపండ్లరసమున నూఱి రేకులకు బూసి యెండించి పుటపాత్రలో నుప్పుపోసి దానిమీద నిటుకపొడి నుంచి యా రేకులుంచి దానిపై మఱలనిటుకపొడి యుప్పుఁ బోసి పైనమూసి మన్ను పూసి నాలుగుజాములు వండిన రాగి భస్మమై యుండును. ఆభస్మమును గాకమాక్షికముతో నూఱి పుటము బెట్టవలెను ఇట్లు ముప్పదిపుటములఁ బెట్టిన బరిశుద్ధమైనభస్మ మగును.

లయగ్రాహి. మంచియనుపానమున మంచి తామ్రం బనుభ
వించ మృత్యువు జర యణంచు జ్వరబాధల్
ద్రుంచి శూలలను హరియించి పాండువుల నద
లించి క్షయములను నిరసించి ప్లీహాదుల్
వంచి యర్శములఁ బెకలించి గ్రహణులను విద
లించి శైత్యముల విడిపించి బలుకాంతుల్
కొంచక యొసంగి సిరి మించి భువి జనుల వల
పించు తామ్రపుగుణం బెంచఁ దర మౌనే. ౨౯

తా. పైజెప్పినవిధమున శుద్ధిఁజేసి భస్మముజేసిన తామ్రమును మంచియనుపానముతో సేవించిన అకాలమృత్యువు, ముదిమి జ్వరపీడ శూలలు పాండువు క్షయరోగము ప్లీహాదులు మూలవ్యాధులు గ్రహణులు శైత్యములు నశించును. మిక్కిలియారోగ్యము గలుగును తామ్రభస్మమునకుసాటి మఱియొకటి లేదు.

ఆయసము.

గీ. ఆయసము మూఁడువిధము లై యవనిలోనఁ
గలవు తీక్ష్ణంబు ముండంబు కాంత మనఁగ
ముండ మిను మగుఁ దీక్ష్ణంబు మొనసి యుక్కు
కాంత మగు నది ధర నయస్కాంత మండ్రు. ౩౦

తా. తీక్ష్ణము ముండము కాంతము నని ఆయసము మూడువిధములు తీక్ష్ణ మన నుక్కు ముండ మన నినుము కాంత మన సూదంటురాయి.

సీ. మునినాథ శుద్ధిఁ జేసినతీక్ష్ణలోహంబు
నాకురాతను జూర్ణ మమరఁ జేసి
యినుపమూఁకుటిలోన నెఱ్ఱగా ముమ్మారు
నేతిలో వేయించి నేర్పుతోడఁ
ద్రిఫలకషాయానఁ ద్రిపుటంబు లొగి వేసి
సమగంధకముతోడ నమర నూఱి
ప్రమిదలలో నుంచి ఘటమృత్తికలఁ బూసి
యారించి నాల్గుపుటాలు దేర్చి



గీ. చాగనల్లేరు వసయడ్డసరము గొబ్బి
తిప్పతీగయుఁ బులిచింత త్రిఫల గునుగు
అల్ల మాదిగఁ గూర్చి లోహంబును శత
పుటము లిడినను నమృతమై పొసఁగు చుండు. ౩౧

గీ. తీక్ష్ణముండంబులకు నెక్కటీరు సుమ్ము
భస్మములు శుద్ధులును శుభప్రాభవములు
గాన వైద్యులు శాస్త్రసంగతి గుదిర్చి
గురుతరంబుగఁ బుటములు గూర్పవలయు. ౩౨

తా. శుద్ధియైనతీక్ష్ణలోహము నాకురాతఁ బొడిగ రాచి యినుపమూఁకుడున నాపొడి నుంచి నేతితో ముమ్మారెఱ్ఱగ వేయించవలెను, అనంతర మాపొడిలో కరకతాడి యుసిరికలతో తయారుచేసినకషాయము పోసి నూఱి మూడుపుటములు బెట్టవలెను అట్లు పెట్టినపొడికి సమముగ నుండునట్లు గంధకముఁ జేర్చి నూఱి మూఁకుడుసంపుటములో నుంచిపైని మన్నుపూసి యెండించి నాలుగుపుటములు పెట్టి తరువాత చాగనల్లేరు వస అడ్డసరము గొబ్బి తిప్పతీఁగ పులిచింత కరకతాడియుసిరికలు గునుగు అల్లము మొదలగు వానిరసములను బోసి నూఱి నూరుపుటములు బెట్టినయెడల భస్మ మగును. ఈతీక్ష్ణలోహమునకువలె ముండలోహమునకును శుద్ధులు మున్నగునవి చేయనగును.

మత్త. లోహభస్మము సేవఁ జేసిన లోకమం దమృతాఖ్యమై
ప్లీహపాండుమహోదరంబులు పిత్తవాతగఘాదులున్
మేహకుష్ఠగుదార్శశూలలు మేహముల్ జ్వరకాస లా
నాహముల్ తెగటార్చి సంగుఁ జిరాయురున్నతసంపదల్. ౩౩

తా. లోహభస్మము సేవించిన ప్లీహము, పాండువు మహోదరములు పిత్తము వాతము కఫము, మేహకుష్ఠు, మూలవ్యాధి, శూలలు మేహము, జ్వరము కాస మున్నగురోగము లన్నియు నశించును. చిరాయువు గలుగును.

కాంతలోహము

సీ. వినుము కాంతము నాల్గువిధము లౌ రోమక
భ్రామకచుంబకద్రావము లన

నొక్కటొక్కటికంటె నెక్కుడై గుణముల
విలసిల్లు కాంతంబువిధము వినుము
కాంతంపుగిన్నెలోఁ గాఁచినయుదకంబు
బోసి నూనెయుఁబోయఁ బొసఁగ నిల్చు
హింగు వనిడగంధహీనమై యుండును
వేపచేఁ దిడఁ జేదు విడిచి యుండుఁ

గీ. పొసఁగ నాగిన్నెలోఁ బాలు బోసి వండఁ
బొడవుగాఁ బొంగి భూమి పైఁ బడక యుండు
గఱిక నునిచిన నల్లనై కానఁబడును
కాంతలోహ మటంచునుగణుతిఁగాంచు. ౩౪

తా. రోమకము, భ్రామకము, చుంబకము, ద్రావకము, లను భేదములఁ గాంత లోహము నాలుగువిధములు. ఇందు గుణములం దొక్కొక్కదానికంటె నింకొక్కటియె క్కుడు. కాంతపుగిన్నెలో వేఁడినీరుపోసి తైలబిందు విడిచిన చెదరక నిలుచును. ఇంగు విడిచిన వాసన నశించును. పాలు పోసి వండినఁ బొడవుగా, బొంగును. కాని, క్రింద బడవు. గరిక యుడిచిన నల్ల నగును. ఇట్టిగుణములుండిన నది కాంతలోహమగును.

సీ. కాంతంబు తైలతక్రాదిద్రవ్యములచే
శోధించి కుండేటిశోణితమునఁ
దడుపుచు మున్మారు వడి నగ్నిలోఁ గాఁచి
త్రిఫలకషాయానఁ దీరు సేసి
పుటపుటంబునకు నేర్పున నింగిలీకంబు
నిరువదియగుభాగ మెనయఁ గూర్చి
కాంతంబుతోఁ గూడఁ గలిఁ బోసి మర్దించి
స్ఫుటముగా ముప్పదిపుటము లిడిన

గీ. కాంతభస్మము ననుపానగరిమతోడ
సేవఁ జేసిన మృత్యువు జర నణంచు
నఖిలరుజములఁ బాపి దీర్ఘాయు వొసఁగుఁ
గాంతభస్మంబునకు సాటి గలదె భువిని. ౩౫



తా. నూనె మున్నగు ద్రవపదార్థములచేఁ గాంతము శోధించి కుందేటిశోణితమునఁ దడుపుచు మున్మారు నిప్పులోఁ గాఁచి పిమ్మట త్రిఫలకషాయమును బోసి పైవిధమున మున్మారు కాఁచవలయును, అట్లు కాఁచినకాంతలోహపు ఱేకులకు నిరువదవవంతు ఇంగిలీకమును జేర్చి కలిఁబోసి నూఱవలెను. అట్లు నూరి ముప్పదిపుటము లిడి, భస్మమగును. ఈభస్మము సేవించిన మృత్యువు ముదిమి సకలరోగములు పోవును దీర్ఘాయువుఁ గలుగును.

తగరము.

సీ. ఖురమిశ్రకము లన నిర వొందు దగరంబు
ఘనము ఖురము మిశ్రకంబుకంటెఁ
బసపున వావిలిపసరున మున్మారు
కరఁగి పోసిన శుద్ధి పఱగు చుండు
తగరము నగ్ని మీఁదను బెంకులో నుంచి
క్షౌరంబులను సురాకారమునను
వండుచు మోదుగుబండచే రాచినఁ
బస చెడి తగరంబు భస్మమగును

గీ. దాళకంబును జిల్లేడు పాలఁ దగర
మునకుఁ బైపూఁతఁ లిడి మూఁడుపుటములిడుచు
బుద్ధికొలఁదిని మఱికొన్ని పుటము లిడిన
స్వచ్ఛముగ భస్మ మౌ నది సంయమీంద్ర? ౩౬

తా. ఖురము మిశ్రకము నని తగరము రెండువిధములు. మిశ్రకముకంటె ఖురముమిక్కిలి శ్రేష్ఠము. ఖురవంగమునందు పసపు వావిలిరసముఁ జేర్చి మూఁడుసారులు కరఁగిన శుద్ధి యగును. అది మూఁకుడులోనుంచి క్షౌరములు సూరేకారము వైచి వండుచు మోదుగుబండచే రాచిన పస చెడితగరము భస్మమగును. శుద్ధి యైనతాళకమును జిల్లేడుపాలను తగరమునకుఁ బూసి మూఁడుపుటములు పెట్టినయెడ తగరము భస్మమగును.

గీ. వంగభస్మము సేవించువారలకును
రాక్షసాళికి విష్ణుచక్రంబుఁబోలె
మూత్రకృచ్ఛ్రంబులను బహుమూత్రములను
సర్వమేహవ్రణంబుల సంహరించు. ౩౮

తా. శుద్ధమగువంగభస్మము సేవించునెడ మూత్రకృచ్ఛ్రంబులు బహుమూత్రములు సకలమేహవ్రణములు నశించును.

## సీసము.

సీ. కరఁగి సీసము మూఁడువరుసలు వావిలి
రసమున ముంచిన, బోసఁగు శుద్ధి
చించపూారంబున సీసము నాయస
పాత్రలో వైచిన భస్మమగును
సీసభస్మము మణిశిల సమంబుగఁ గూర్చి
నిమ్మపుల్సున నూఱి నేర్పుతోడఁ
బిళ్ళలుచేసి మూఁకుడులలోఁ బెట్టి పదిలంబుగా నగ్ని
పుటమునఁ దీసి నేర్పునను మఱియు
గీ. కరగ మణిశిల యిరువదిపాళ్లుకూర్చి
పోసఁగనూఱుచు నఱువదిపుటము లిడిన
స్వచ్ఛమై వారితరమయి శుభ మొసంగు
నాగభస్మంబు భువిని విఖ్యాత మెసఁగ. ౩౯

తా. వావిలాకురసములో సీసమును గరఁగి మువ్మాఱుపోసిన శుద్ధి యగును అట్లు శుద్ధియైనసీసము నినుపమూఁకుడులో చింతబెరడు బూడిదతో గలిపి యుంచి వేయించిన భస్మమగును. ఆభస్మమునకు సమానముగ మణిశిలం జేర్చి నిమ్మరసము బోసి నూఱి బిళ్ళలు చేసి మూఁకుడులలోఁ బెట్టి మన్నుపూసి పుటము బెట్టి తీసి దాని కిరువదియవభాగము మణిశిలఁ జేర్చి నిమ్మరసమున నూఱి మరలపుటము వేయునది ఇట్లఱువది పుటములు వైచిన స్వచ్ఛమైనభస్మ మగును.

చ. నయముగ నాగభస్మము దినంబును సేవ యొనర్చిన న్మహా
క్షయలును సర్వశూలలును గామిల పాండుప్రమేహ కృచ్ఛ్రముల్



రయమునఁ బాఱఁదోలును జరామరణంబుల సంహరించు ని
ర్భయులను జేయు మానికులపావన సీసము సాటి గల్గునే. ౪౦

తా. శుద్ధమైననాగభస్మమును సేవించునెడక్షయ శూలలు గామిల,పాండు ప్రమేహము మూత్రకృచ్ఛ్రములు ముదిమి మృత్యువు పోవును. మానవుల నిర్భయులుగఁ జేయును

కం. నేరేడు మఱ్ఱి మోదుగు
బూరుగురసములను లోహములు సీసాదుల్
నూఱుపుటంబులచే సిం
దూరించును గెంపుసొంపుతో సమమగుచున్. ౪౧

తా. సీసము మున్నగు సకలలోహములు నేరేడు మఱ్ఱి మోదుగు బూరుగురసముల నూఱుచు నూఱుపుటము లిడిన కెంపుతో సమానమైన కాంతిఁగలిగి మిక్కిలిసిందూరించును.

## ఇత్తడి.

సీ. పుత్తడిఁ బోలినయిత్తడి గొని దానిఁ
దైలాదిశుద్ధులఁ దగ నొనర్చి
రజము గావించి యారజము వావిలిరసం
బున నూఱి నైదాఱు పుటము లిడుచు
గంధకంబును దాళకంబును మణిశిల
గలిపి యిత్తడి నిమ్మపులుసుచేత
మెత్తగా నూఱి యెన్మిదిపుటంబులువెట్టఁ
బరిశుద్ధమై యది భస్మమగును
గీ. దీనిఁ దినఁ గల్గుగుణముల తీరువినుము
కుష్ఠువు లడంచు జంతువుకుల మణంచు
నపస్మైత్యాదిదోషంబు లపహరించుఁ
గాకఁ దోలఁగించు శైత్యంబుఁ గలుగఁ జేయు. ౪౨

తా. బంగారువలె మెఱయునిత్తడిని తైలాదిశుద్ధులు గావించి పొడిజేసి యా పొడి వావిలిరసంబున నూఱి యైదాఱు పుటములు బెట్టి దానికిసమభాగములు గంధక

తాళకమణిశిలలు జేర్చి నిమ్మపండురసమున మర్దించి మఱియెనిమిదిపుటములు బెట్టి శుద్ధ మైనభస్మమగును. ఈభస్మము కుష్ఠువు క్రిమి వికారము! పైత్యాదిదోషము లేకుండఁ జేయును.

సీ. తగరంబు తామ్రపాదము గూర్చి మూసలో
 గరఁగినలోహంబు కాంస్యమండ్రు
కాంస్యంబు తైలతక్రాదిద్రవములచేఁ
 బరిశుద్ధిఁ జేసిన సరసమగును
గంధతాళకములఁ గలనూఱి యైదాఱు
 పుటములేసిన మృతిఁ బొందు లెస్స
తామ్రభస్మమురీతిఁ దగఁ గొన్నిపుటములు
 వేయ నిరూఢ మై వెలయుచుండు

గీ. గాంస్యభస్మంబు సేవింప ఘనున కెపుడు
నుష్ణ మై రూక్ష మై చేదు నొగరు గల్గి
వాతపైత్యకఫాదులఘాత లణఁచు
మహితగుణధుర్య యాత్రేయమానివర్య. ౮౨

తా. నాలుగుభాగములుతగరము రాగియొకపాలు జేర్చి తామ్రపాదమనఁటవలన తగరములో పాదమని భావింపనగు కరగిన లోహము కాంస్యమనబడును. నూనె మజ్జిగ మున్నగువానిలో గరఁగి పోసిన శుద్ధియగును దానిని గంధకము తాళకము సమభాగములుగ జేర్చి నిమ్మపులుసున మర్దించి శుద్ధ యైనకంచునకుబట్టించి 5 లేక 6 పుటములు పెట్టిన భస్మమగును ఈభస్మము చేఁదు ఒగరు గలిగియుండును. వాతపైత్యకఫాదిరోగము లణఁచును.

మాలిని. జయజయ మృదుశీలా చారుసౌవర్ణచేలా
 జయముకురకపోలా స్వాశ్రితాహ్లాదమూలా
 జయ రిపుచయకాలా సర్వభక్తానుకూలా
 జయ ధృతవనమాలా జలధికన్యాధిలోలా. ౮౩

గద్య. ఇది శ్రీమద్వైద్యవినోద శ్రీవత్సగోత్రానుమోద వేదాంతాచార్యపుత్ర శ్రీనృసింహప్రసాదలబ్ధకవితా చాతుర్య ముడుంబవేంకటాచార్య ప్రణీతం బైన రసప్రదీపిక యనుప్రబంధంబునందు నవలోహాదిభస్మసిందూరాది ప్రకారంబులు గలతృతీయాశ్వాసము సర్వము సంపూర్ణము.



| | |
|---|---|
| [illegible] | 0 12 |
| [illegible] | 0 13 |
| [illegible] | 0 12 |
| [illegible] | 0 12 |
| [illegible] 1—2 [illegible] | 1 0 |
| [illegible] | 1 0 |
| [illegible] | 1 8 |
| [illegible] 1—2 [illegible] | 1 0 |
| [illegible] | 0 12 |
| [illegible] | 1 0 |
| [illegible] | 1 0 |
| [illegible] 1 [illegible] | 0 14 |
| [illegible] 2 [illegible] | 0 14 |
| [illegible] | 0 8 |
| [illegible] | 0 6 |
| [illegible] | 0 8 |
| [illegible] | |
| [illegible] | 1 12 |
| [illegible] | 1 8 |
| [illegible] | 1 12 |
| [illegible] | 1 12 |
| [illegible] | 1 8 |
| [illegible] | 1 12 |
| [illegible] | 1 12 |
| [illegible] | 1 12 |
| [illegible] | 1 0 |
| [illegible] | 0 12 |
| [illegible] | 0 4 |

[illegible]

# ఆంధ్రనాటకములు.

| | | | |
|---|---|---|---|
| కవికాల సాంఖ్యతో | ... | రూ 0 | 1 |
| శ్రీకృష్ణ తులాభారము సాంఖ్యతో | ... | 0 | 1 |
| సంగీత చంద్రికాంగి | ... | 0 | 1 |
| సంగీత సత్యహరిశ్చంద్ర | | 0 | 1 |
| సారంగధర నాటకము | | 0 | 1 |
| బొబ్బిలియుద్ధము | | 1 | |
| గయోపాఖ్యానము | చి॥ లక్ష్మి న॥ | 0 | |
| ప్రసన్న యాదవము | డిటో | 0 | |
| పాంచాలీ పరిణయము | డిటో | 0 | |
| చతురచంద్రహాసము | డిటో | 0 | |
| సుశీల నాటకము | | 0 | 1 |
| లీలావతీ నాటకము | | 0 | |
| సంగీత సావిత్రీ నాటకము | | 1 | |
| సంగీత శశిరేఖా నాటకము | | 0 | 1 |
| సంగీత ప్రహ్లాద నాటకము | | 0 | 1 |
| విద్యుత్కేళీ శాపవిమోచనము | | 1 | |
| చిత్రనళీయము, ఖిల్జీ | | | |
| విషాద సారంగధర | డిటో | 1 | |
| ప్రహ్లాద నాటకము | డిటో | 1 | |
| సావిత్రీ చిత్రాశ్వము | డిటో | 1 | |
| పాదుకా పట్టాభిషేకము | కొ॥ వే॥ | 1 | |
| చింతామణి నాటకము | కా॥ నా॥ | 1 | |
| భద్రాయురభ్యుదయము | డిటో | 1 | |
| శంకరాచార్య దివ్య సమాచారము | | 1 | |
| ప్రబోధ చంద్రోదయ నాటకము | | 0 | |
| కుశలవ నాటకము | | 0 | |
| శ్రీరామ విజయము | | 0 | |
| శ్రీరామ అశ్వమేధము | | 0 | |

మానేజరు సన్న్యాసయ్య, ఆంధ్రబుక్కుడిపో,

రాజమండ్రి

END OF
TITLE